ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
16
బుధవారం 3 జనవరి 2018



తెగ తాగేశారు!

- డిసెంబరు ఆఖరి వారంలో రూ.41 కోట్ల మద్యం అమ్మకాలు
- గత ఏడాదితో పోల్చితే 25 శాతం ఎక్కువ సేల్స్

నూతన సంవత్సరాది వేడుకలు జిల్లావాసులకు కిక్ ఎక్కించాయి. మద్యం షాపులు, బార్లు మందుబాబులతో కిక్కిరిసాయి. ప్రభుత్వ ఖజానాకు మంచి ఆదాయం సమకూర్చి పెట్టాయి.

వివరాలు 6లో..



మృతురాలు బాలెమ్మ



కన్నతల్లిని పొట్టన పెట్టుకున్న సుబ్రమణ్యం

మానవత్వం కనుమరుగైంది. రాక్షసత్వం రెచ్చిపోతోంది. వావివరసలు లుప్తమవుతున్నాయి. మనిషికి, మృగానికి తేడా లేకుండాపోయింది. అవసరాలకు డబ్బులివ్వలేదని పీకలదాకా తాగొచ్చి కన్నతల్లినే కడతేర్చాడో కిరాతకుడు. వి.కోట మండలం శివునికుప్పం కాలనీలో ఈ ఘోరదురంతం చోటు చేసుకుంది. తల్లిని చంపిన ఆ పాపిని గ్రామస్తులే పట్టుకుని చితక్కొట్టి పోలీసులకు అప్పగించారు.

వీడు మనిషా?

- డబ్బులివ్వలేదని కన్నతల్లిని చంపిన కిరాతకుడు

వివరాలు మెయిన్‌లో

టాస్క్‌ఫోర్స్‌పై 'ఎర్ర' స్మగ్లర్ల దాడి

- గాయపడిన కానిస్టేబుల్
- రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు
- 32 ఎర్రచందనం దుంగల స్వాధీనం

వివరాలు మెయిన్‌లో



గాదంకి గ్రామసభను గోపూజతో ప్రారంభిస్తున్న మంత్రి అమరనాథ రెడ్డి

పండుగ వాతావరణంలో జన్మభూమి

వివరాలు 2

- 185 చోట్ల తొలిరోజు గ్రామసభలు
- రెండు సభలకు మంత్రి అమరనాథరెడ్డి హాజరు
- చిన్న చిన్న వాగ్వాదాలు తప్ప గ్రామ సభలు ప్రశాంతం
- కార్యక్రమాలకు దూరంగా వైసీపీ ప్రజాప్రతినిధులు
- ప్రజలకు ఉపయోగపడని సభలు ఎందుకన్న రోజా



నుజ్జునుజ్జు అయిన ఆటోలో ఇరుక్కుపోయిన మృతదేహాలు

అతివేగానికి ముగ్గురి బలి

- కల్లుపల్లె సమీపంలో ఆటోను ఢీ కొన్న లారీ
- మృతుల కుటుంబాలకు చంద్రన్న బీమా సాయం

వివరాలు 3

సంక్షిప్తం...

మండలాలకు జన్మభూమి ప్రచార సామగ్రి పంపిణీ

చిత్తూరు అర్బన్, జనవరి 2: జిల్లాలో 66మండలాలు, రెండు నగర పాలక సంస్థలు, ఆరు మున్సిపాలిటీల స్పెషల్ ఆఫీసర్లకు జన్మభూమి గ్రామసభల ప్రచార సామగ్రి సోమవారం రాత్రి అందజేసినట్లు కలెక్టర్ ప్రద్యుమ్నకు సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ తిమ్మప్ప తెలిపారు. కలెక్టర్‌ను మంగళవారం కలిసి పంపిణీ చేసిన సామగ్రిని వివరించారు. ఐదువేల పోస్టర్లు, సీఎం ప్రసంగ కరపత్రాలు 10వేలు, పాటలు, ఆడియో సందేశం, బ్యాక్ డ్రాప్ వంటి ప్రచార సామగ్రిని జిల్లాలోని సభల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్లకు అందజేశామని వివరించారు.

13,848 రేషన్‌కార్డుల పంపిణీకి ప్రభుత్వం అనుమతి

డీఎస్వో చాముండేశ్వరి

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: జిల్లాలో కొత్తగా 13,848 రేషన్‌కార్డుల పంపిణీకి ప్రభుత్వం అనుమతిచ్చిందని డీఎస్వో చాముండేశ్వరి తెలిపారు. విలేఖరులతో ఆమె మంగళవారం మాట్లాడుతూ కొత్త కార్డుల కోసం జిల్లావ్యాప్తంగా 45 వేల మంది, ఇంకా స్ప్లిట్టింగ్ కేసులు పురస్కరించుకుని 26,616 మంది దరఖాస్తులు చేసుకోగా, 13,848 కార్డులు పౌర సరఫరాల శాఖ కమిషనర్ మంజూరు చేశారన్నారు. సమీప మీ సేవ కేంద్రానికి వెళ్ళి తగిన రుసుం చెల్లించి, తహసీల్దార్ కార్యాలయం నుంచి కార్డుల పొందవచ్చున్నారు. కొత్త కార్డుదారులు సంక్రాంతి చంద్రన్న కానుక పొందవచ్చున్నారు.ఫిబ్రవరి నుంచి సబ్సిడీ బియ్యం, రాగులు, చక్కెర వంటి సరుకులిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెల్లరంగుకార్డుపై రూ.10కే అర కేజీ పంచదార డీలర్లు ఇస్తారన్నారు. ఏఏవై కార్డుదారులకు మాత్రం రూ.13.50కే కేజీ పంచదార అందిస్తామని తెలిపారు.

ప్రజలకుపయోగపడని జన్మభూమి గ్రామసభలు

అందుకే బహిష్కరిస్తున్నామన్న రోజా



నగరి, జనవరి 2: ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడని విధంగా వున్నాయనే జన్మభూమి గ్రామసభలను బహిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే రోజా చెప్పారు. మంగళవారం నగరిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన జన్మభూమి సభల్లో అధికార పార్టీ నాయకుల హంగామా తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సీఎం చంద్రబాబు తనను చూసి ఓట్లు వేయండనడం సిగ్గుచేటని, ఇప్పటి వరకు ఓట్లు వేసిన వారికి ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. పుత్తూరు మున్సిపాలిటీ 2వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలపై కమిషనర్‌ను ప్రశ్నించిన వైసీపీ వార్డు ౘైర్మన్‌ను బెదిరించడం, పోలీసులను తప్పుదోవ పట్టించడం టీడీపీ అరాచకానికి పరాకాష్ట అని ఆరోపించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాల్సిన అధికారులే టీడీపీకి తొత్తులుగా మారారన్నారు.

పల్లెల్లో పండుగ వాతావరణం

అట్టహాసంగా, ప్రశాంతంగా 'జన్మభూమి - మా ఊరు' ప్రారంభం

తిరుపతి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి రోజు సభలు నిర్వహించిన 185 గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు మంత్రి అమరనాథరెడ్డి, కలెక్టర్ ప్రద్యుమ్న, జడ్పీ ౘైర్‌పర్సన్ గీర్వాణి తది తరులు పాకాల మండలం నేంద్రగుంట వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ చేశారు. అనంతరం గాదంకి గ్రామపంచాయతీ నుంచి గ్రామసభను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారు లు గ్రామసభల్లో పాల్గొన్నారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తుండ టంతో సభల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న వాగ్వా దాలు తప్ప సభలు ప్రశాంతంగా జరిగాయి.

ఎక్కడెలా..

▸▸ మంత్రి అమరనాథరెడ్డి, కలెక్టర్ ప్రద్యుమ్న మూడు నియోజకవర్గాల పరిధిలోని జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. పాకాల మండలం గాదంకిలో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. మూడేళ్లలో గాదంకి పంచాయతీ పరిధిలో రూ.6కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని మంత్రి తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పల్లెల్లో జరుగుతున్న అభివృద్ధికి ఇది ఒక నిదర్శనమన్నారు. అలాగే పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని చిన్న ఉప్పరపల్లె, బైరెడ్డిపల్లె మండల కేంద్రంలో గ్రామసభల్లోనూ మంత్రి పాల్గొన్నారు. మంత్రి వెంట కలెక్టర్ ఉన్నారు.

▸▸ చిత్తూరు నగరంలో రెండు డివిజన్ల పరిధిలో జరిగిన గ్రామ సభల్లో లబ్ధిదారులకు కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ చేశారు. మేయర్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రీ, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, మార్కెట్ కమిటీ ౘైర్మన్ మాపాక్షి మోహన్, టౌన్‌బ్యాంక్ ౘైర్మన్ షణ్ముగం పాల్గొన్నారు.

▸▸ చిత్తూరు రూరల్ మండలం కుర్చివేడు, బీఎన్‌ఆర్‌పేటలో గ్రామసభలు మొక్కుబడిగా జరిగాయి. రెండు గంటల్లో రెండు సభలను ముగించారు.

▸▸ గుడిపాల మండలం చిత్తపారలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

▸▸ ఐరాల మండలం చినకాంపల్లె గ్రామ సభలో ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు. కాణిపాకం గ్రామసభలో నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి పాల్గొన్నారు. జీడీనెల్లూరు, పూతలపట్టు మండలంలో ఎమ్మెల్యేలు(వైసీపీ) పాల్గొనలేదు.

▸▸ మదనపల్లె సభల్లో ఎమ్మెల్సీ దొరబాబు, మున్సిపల్ ౘైర్మన్ కొడవలి శివప్రసాద్, స్థానిక నాయకులు దొమ్మలపాటి రమేష్, ఎమ్మెల్సీ నరేష్, రామ్‌దాస్‌చౌదరి, రాటకొండ బాబు రెడ్డి, బోడిపాటి శ్రీనివాస్, బొమ్మన చెరువు శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

▸▸ తంబళ్లపల్లె, బి.కొత్తకోట మండలాల్లో ఎమ్మెల్యే శంకర్ యాదవ్ జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పెద్దమండ్యం మడలవారిపల్లె రోడ్డు నిర్మాణం కోసం, తంబళ్లపల్లె కోసులవారిపల్లెలో పింఛన్లు ఇవ్వలేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

▸▸ బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలో జన్మభూమి కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య పాల్గొన్నారు.

▸▸ పుత్తూరు మున్సిపాలిటీ, వడమాలపేట పీసీ అగ్రహారం గ్రావుసభల్లో ఎమ్మెల్సీ ముద్దు కృష్ణమ పాల్గొన్నారు. పుత్తూరు రెండో వార్డులో వైసీపీ కౌన్సిలర్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాటలు జరిగాయి. 30 నిమిషాల తరువాత పరిస్థితి సర్దుమణిగింది.

▸▸ ఎస్‌ఆర్‌పురం మండలం ముదిగుప్పం పంచాయతీలో జన్మభూమి షెడ్యూల్‌ను ఎంపీపీ, జడ్పీటీసీలకు ఇవ్వలేదని జడ్పీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిగుప్పం మాజీ సర్పంచ్ ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు ఏకపక్షంగా ఇస్తున్నారని వాగ్వాదానికి దిగారు.

▸▸ తిరుపతి కార్పొరేషన్ పరిధిలో తిమ్మినాయుడు పాళ్యం, పీకే లే అవుట్, ఎస్వీనగర్, వరదరాజనగర్‌లో గ్రామసభలు జరిగాయి. ఎమ్మెల్యే సుగుణ, నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ పాల్గొన్నారు.

▸▸ కలకడ మండలం బాలయ్యగారిపల్లె గ్రామ సభలో లిడ్‌క్యాప్ ౘైర్మన్ ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.



తిమ్మినాయుడుపాళెంలో అంగన్‌వాడీలు ఏర్పాటుచేసిన రాగి రొట్టెను తింటున్న తిరుపతి ఎమ్మెల్యే సుగుణ

మొక్కుబడిగా రేషన్ కార్డుల పంపిణీ

గ్రామ సభల్లో రేషన్ కార్డులు పంపిణీ చేస్తారని ఆశగా వచ్చిన లబ్ధిదారులకు నిరాశే మిగిలింది. జిల్లా వ్యాప్తంగా 14వేలకు పైగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వీటిని గ్రామసభల్లో పంపిణీ చేస్తామని ప్రకటించారు. కానీ జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఆ గ్రామానికి మంజూరైన పూర్తి రేషన్ కార్డుల పంపిణీ జరగలేదు. కొన్నిచోట్ల మొక్కుబడిగా ఒకటి, రెండు కార్డులు అందజేసి, మిగిలినవి కార్యదర్శి దగ్గర తీసుకోవాలని సూచించారు. మరికొన్నిచోట్ల కార్డులు ప్రింట్ కాలేదు తర్వాత ఇస్తామని చెప్పడంతో లబ్ధిదారులు నిరాశగా వెనుతిరిగారు.

వైసీపీ దూరం.. దూరం

జన్మభూమి గ్రామ సభలకు వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు ఎవరూ సభలకు రాలేదు. పార్టీ ఆదేశాల మేరకే వీరు జన్మభూమి సభలకు దూరంగా ఉన్నారు.

ఇది నారావారి అభివృద్ధి నామ సంవత్సరం

గాదంకి జన్మభూమి సభలో మంత్రి అమరనాథరెడ్డి

పాకాల, జనవరి 2: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమంతో ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజల వద్దకే పంపి సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేస్తున్నారని, ఈ కొత్త సంవత్సరం నారావారి అభివృద్ధినామ సంవత్సరమని మంత్రి ఎన్.అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పాకాల మండలం గాదంకి గ్రామంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. గాదంకి గ్రామంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేశారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధిలో భాగంగా 23 వేల మందికి ప్రభుత్వ సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామన్నారు. 4వేల కోట్ల వ్యయంతో 7 గంటల పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. గాదంకిని ఓడిఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దిన సర్పంచ్ శాంతిని అభినందించారు. జడ్పీౘైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం, ఆనందం నినాదంతో ప్రతి కుటుంబానికి నెలకు పది వేల రూపాయల ఆదాయ కల్పనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ జిల్లాలో 1365 గ్రామ పంచాయతీలలో ప్రతిరోజు పదిరోజులపాటు గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 13వేల రేషన్ కార్డులు, 37 వేల పింఛన్లు, 23 వేల మందికి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న బీమా, రైతు రుణ ఉపశమన పత్రాలు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన పెద్దలను, అంగన్‌వాడీ కేంద్రాలకు 7 ఎల్ఈడీ టీవీలను అందజేసిన సింగిల్‌విండో అధ్యక్షుడు మునీశ్వరరెడ్డిని మంత్రి సన్మానించారు. పంట సంజీవిని కుంట పనులను ప్రారంభించారు. పశువైద్యశిబిరాన్ని, సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. గర్భిణుల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెసీ గిరీష, తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, జెసీ2 చంద్రమౌళి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, తుడా ౘైర్మన్ నరసింహా యాదవ్, టీడీపీ నాయకులు వలపల దశరథనాయుడు, శ్రీధర్‌వర్మ, చాముండేశ్వరి, సురేష్ కుమార్, బి.నాగరాజనాయుడు, ఎన్.మునీశ్వరరెడ్డి, వై.లింగయ్యనాయుడు, బొల్లినేని విశ్వనాథరావ్, కె.బాలాజీ, ఎం.వెంకటేష్‌బాబు, బాలశంకర, కనకరాజ్, చలపతి, ఆర్.ఆనందచౌదరి, విజయలక్ష్మి, గురుమూర్తి, రమేష్, గౌతమి, కిశోర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. నేంద్రగుంట, శంఖంపల్లె, ఆదినపల్లెల్లో కూడా సభలు జరిగాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యం నాయుడు, గోవింద్, వైస్ సర్పంచ్ అరుణ, బాలనగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవ్యాంధ్రకు ఎన్నెన్నో పరిశ్రమలు

నవ్యాంధ్రలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని పరిశ్రమలశాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం సోమల మండలం చిన్నఉప్పరపల్లెలో జరిగిన ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు ప్రతి రైతుకు పంట సంజీవిని గుంటలు, రెయిన్‌గన్లు వంటివి అందిస్తున్నామన్నారు. వెలుగు మహిళలకు మంజూరైన ట్రాక్టర్లు, రైతులకు బిందు సేద్య పరికరాలను మంత్రి పంపిణీ చేశారు.



సోమల మండలం చిన్నఉప్పరపల్లెలో ట్రాక్టర్‌ను నడుపుతున్న మంత్రి అమరనాథరెడ్డి

జిల్లాలో 185 చోట్ల జన్మభూమి గ్రామసభలు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: ఐదవ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైనామంగళవారం 64 మండలాల్లోని 154 గ్రామ పంచాయతీల్లో, 8 మున్సిపాలిటీల్లోని 31 వార్డులు, డివిజన్లలో సభలు జరిగాయి. మంత్రి అమరనాథరెడ్డి పుంగనూరు, పాకాల ప్రాంతాల్లో జన్మభూమిలో పాల్గొన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ కఠారి హేమలత, కుప్పంలో ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మదనపల్లెలో స్థానిక ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు, నగరిలో ఎమ్మెల్సీ గాలి ముద్దు కృష్ణమనాయుడు, పీలేరులో లిడ్‌క్యాప్ ౘైర్మన్ ఎరిక్షన్ బాబు, పూతలపట్టులో ఎంపీపీ సునీత, సత్యవేడులో ఎమ్మెల్యే తలారి ఆదిత్య, తిరుపతిలో ఎమ్మెల్యే సుగుణ పాల్గొనగా జీడీ నెల్లూరు, పలమనేరు, శ్రీకాళహస్తిలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. పీలేరులో నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పుంగనూరులో ఎం. వెంకటరమణరాజు, పూతలపట్టులో ఎం. లలితకుమారి పాల్గొన్నారు. చంద్రగిరిలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, జీడీ నెల్లూరులో ఆనగంటి హరికృష్ణ, కుప్పంలో పీఎస్ మునిరత్నం పాల్గొన్నారు.



నుజ్జునుజ్జు అయిన ఆటోలో ఇరుక్కుపోయి మరణించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం, అలెక్స్ - ఆస్పత్రిలో మృతి చెందిన మున్నాబీ

నెత్తురోడిన రోడ్డు

కల్లుపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం » ఆటోను ఢీ కొన్న లారీ

» ముగ్గురు మృతి, ఐదుగురికి తీవ్రగాయాలు

గంగవరం జనవరి 2: గంగవరం మండలం కల్లుపల్లె సమీపంలో మంగళవారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పలమనేరు నుంచి కల్లుపల్లె వైపు వెళ్తున్న ఆటోను మదనపల్లె వైపు నుంచి వస్తున్న తమిళనాడుకు చెందిన లారీ ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గంగవరం మండలం చిన్నమనాయని పల్లెకు చెందిన ఆటో డ్రైవర్ సుబ్రహ్మణ్యం (35), పలమనేరుకు చెందిన పెయింటర్ అలెక్స్ (55) ఆటోలోనే చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న సామరాజుపల్లెకు చెందిన మున్నాబీ, షర్మిల, ఫర్హానా, షబానా, గజేంద్ర, మేనక, మల్లిక తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వాహనంలో పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో మున్నాబీ (50) చికిత్స పొందుతూ మృతి చెందారు. షర్మిల, ఫర్హాన, షబానా పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నందున వేలూరు సీఎంసీకి తరలించారు. గాయపడిన గజేంద్ర, మేనకను కూడా ప్రాథమిక చికిత్స అనంతరం తిరుపతికి తరలించారు. డీఎస్పీ చౌడేశ్వరి, గంగవరం సీఐ మధుసూదన్ రావు, ఎస్ఐ రాజశేఖర్ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మృతదేహాలను పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సీఐ మధుసూదన్ రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనాథలైన కుటుంబాలు

ప్రమాదంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ సుబ్రహ్మణ్యంకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. సుబ్రహ్మణ్యం వ్యవసాయ పనులు చేసుకోలేక ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రమాదంలో సుబ్రహ్మణ్యం మృతి చెందడంతో అతని భార్య, పిల్లలు అనాథలయ్యారు. పలమనేరుకు చెందిన అలెక్స్ (55) 30 ఏళ్లుగా పెయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలెక్స్‌కు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అలెక్స్ మృతి చెందడంతో అతని భార్య, బిడ్డలు పెద్ద దిక్కు కోల్పోయారు. సామరాజుపల్లెకు చెందిన మున్నాబీకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవలే కుమారుడు అనారోగ్యంతో మృతిచెందగా,మున్నాబీ కూడా ప్రమాదంలో మృతి చెందింది.

అతి వేగంతోనే ప్రమాదం

ఆటో అతివేగం కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పలమనేరు నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న కల్లుపల్లెకు వెళ్తూ మార్గమధ్యంలో ఓ లారీని ఆటో ఓవర్‌టేక్ చేస్తూ వెళ్లడం, అదే సమయంలో మదనపల్లె నుంచి పలమనేరువైపు వస్తున్న తమిళనాడు లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



ప్రమాదంలో గాయపడినవారు

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం : మంత్రి



చంద్రన్న బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

గంగవరం/పలమనేరు జనవరి 2 : పలమనేరు సమీపంలోని కల్లుపల్లె మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. కల్లుపల్లె వద్ద ఆటో, లారీ ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమాన్ని ముగించుకొని రాత్రి పలమనేరు చేరుకున్న మంత్రి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి అమరనాథరెడ్డి చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి తక్షణ సాయం కింద చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.2 లక్షలు ఆర్థికసాయం అందించారు. మంత్రి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని, వెంకటరమణారెడ్డి, హేమంత్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సస్పెన్షన్

కల్లూరు, జనవరి 2: పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ పరిధిలో జరిగిన మరుగుదొడ్ల అవకతవకలకు బాధ్యులైన మరో అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కల్లూరు పంచాయతీలో 52 మరుగుదొడ్లను నిర్మించకనే బిల్లులు చేయడం జరిగింది.ఈ విషయమై డీపీవో ప్రభాకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఓంకార్ విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. అవకతవకలకు బాధ్యులైన పులిచెర్ల ఆర్‌డబ్ల్యూఎస్ స్వరూపరాణిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇదివరలో మరుగుదొడ్ల అవకతవలపై ఒకరిని సస్పెండ్ చేయడం జరిగింది. ఇలావుండగా మరుగుదొడ్ల అవకతవకలపై ఉన్నతాధికారులు అంతర్గతంగా విచారణ కొనసాగిస్తున్నారని తెలిసింది. అవకతవకలపై బాధ్యులైన మరో అధికారిపై కఠిన చర్యకు సిద్ధమవుతూ, అదే సమయంలో అనధికారికంగా బాధ్యులైన మరో ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

రైలు కిందపడి మృతి



తిరుపతి (నేరవిభాగం), జనవరి 2: తిరుపతి రైల్వేస్టేషన్ లో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి రైలు కిందపడి దుర్మరణం చెందాడు. రైల్వే సీఐ ఆశీర్వాదం కథనం మేరకు.. సోమవారం రాత్రి తిరుపతి నుంచి విశాఖకు తిరుమల ఎక్స్‌ప్రెస్ బయల్దేరింది. ఆ సమయంలో పరుగెత్తుకుంటూ వచ్చిన ఓ వ్యక్తి రైలు ఎక్కడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో కాలు జారి అదే రైలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ వ్యక్తి వద్ద ఎటువంటి వివరాలు లభ్యం కాలేదని సీఐ తెలిపారు. ఎడమ కాలు పైభాగంలో, మోకాలిపై నల్లని మచ్చలు ఉన్నాయన్నారు. వక్క రంగు ప్యాంటు, తెలుపు, ఎరుపు, నలుపు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహం రుయా మార్చురీలో ఉందని.. వివరాలు తెలిసినవారు 77991 22229 నెంబరులో సంప్రదించాలన్నారు.

సారా అనేది కనిపించకూడదు

» మద్యం ఎంఆర్‌పీ అమ్మకాలపై నిఘా పెట్టండి

» ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగలక్ష్మి ఆదేశం



ఎక్సైజ్ నేరాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డీసీ నాగలక్ష్మి

చిత్తూరు సెంట్రల్, జనవరి 2: జిల్లాలో ఎక్సైజ్ నేరాలను అదుపు చేయడంతో పాటు సారా స్థావరాలపై దాడులు జరిపి సారా నిషేధిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ డీసీగా బాధ్యతలు చేపట్టిన ఆమె మంగళవారం తన కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నాగమద్దయ్య, చిత్తూరు డివిజన్ సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌తో జిల్లాలో ఎక్సైజ్ నేరాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ఎక్కడా నాటు సారా స్థావరాలు ఉండకూడదని హెచ్చరించారు. జిల్లా రెండు రాష్ట్రాలకు సరిహద్దు కావడాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తం కావాలని సూచించారు. లైసెన్స్‌దారులు ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయించేలా చూడాలని, అదే విధంగా దుకాణంలో సీసీ కెమెరాల వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు.

తెలుగు రాష్ట్రాల్లో తొలి మహిళా ఎక్సైజ్ డీటీ నాగలక్ష్మి

అనంతపురం జిల్లాకు చెందిన నాగలక్ష్మి గ్రూప్ వన్‌లో ఉత్తీర్ణత సాధించి శ్రీకాకుళం జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా తొలి పోస్టింగ్ పొందారు. ఆ తర్వాత అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా, అక్కడే ఎక్సైజ్ సూపరిటెండెంట్‌గా, అక్కడి నుంచి తెనాలి ఈఎస్‌గా, విజయవాడ డిస్టిలరీ అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేశారు. తదుపరి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతితో వైఎస్ఆర్ కడప జిల్లాకు వెళ్లారు. రెండు సంవత్సరాలు అక్కడ పనిచేసిన ఆమె శ్రీకాకుళం డీసీగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో బదిలీల నేపథ్యంలో ఖాళీగా ఉన్న చిత్తూరు ఎక్సైజ్ డీసీగా ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు.

లక్కీ డిప్‌లో బార్ల కేటాయింపు : జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు బార్లను లక్కీ డిప్ విధానంలో కేటాయింపులు చేశారు. మంగళవారం ఎక్సైజ్ జిల్లా కార్యాలయంలో డీసీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో బార్ల కేటాయింపు ప్రక్రియ జరిగింది. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు నలుగురు దరఖాస్తు చేసుకోగా లక్కీ డిప్‌లో విశ్వనాథరెడ్డికి వచ్చింది. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు నలుగురు దరఖాస్తు చేసుకోగా లక్కీడిప్‌లో మోహన్ అనే వ్యక్తికి వచ్చింది.

చిత్తూరు



వరి పొలాలను పరిశీలిస్తున్న రాజశేఖర్ నాయుడు

ఆధునిక పద్ధతి సాగుతో అధిక దిగుబడి

చిత్తూరు కల్చరల్, జనవరి 2: ఆధునిక పద్ధతులైన శ్రీ, డ్రమ్ సీడర్ పద్ధతులలో వరి సాగుతో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు ఏరువాక సమన్వయకర్త రాజశేఖర్ నాయుడు సూచించారు. మండలంలోని కమ్మపల్లె, పచ్చనపల్లె, తాళంబేడు, కృష్ణాపురం గ్రామాల్లో వరి పొలాలను ఆయన మంగళవారం సందర్శించారు. తెగుళ్ళు తాకిడి తగ్గుతుందని తెలిపారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి



ఐరాల మండలంలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత



పాలసముద్రం సభలో మాట్లాడుతున్న ఎంపీపీ మీన

పెనుమూరు, జనవరి 2: పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. మండలంలోని కేసీపల్లె, తిరివిరెడ్డిపల్లె, తాటిమాకులపల్లె పంచాయతీల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో ఆమె ప్రసంగిస్తూ రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధి కి సీఎం చంద్రబాబునాయుడ అనేక సంక్షేమ కార్యక్రమా లు అమలు చేస్తున్నారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని తాటిమాకులపల్లె ప్రజలు కోరగా, వెంటనే మంజూరు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ, ఎంపీపీ హరిబాబునాయుడు, జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు, ఏఎంసీ చైర్మన్ మోహన్ నాయుడు, తహసీల్దారు రవి, ఎంపీడీవో పార్వతమ్మ, సర్పంచ్‌లు అశోక్, పప్పు, ప్రకాష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్సీ సునీత

ఐరాల, జనవరి2: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తోందని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. కాణిపాకం, చినకాంపల్లె, వడ్రాంపల్లె పంచాయతీల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. చినకాంపల్లె సభలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి లలితకుమారి, ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ లత, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వీడీబీ హరిబాబు, మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు, సర్పంచులు మధుసూదన రావు, కాంతమ్మ, వైస్‌ఎంపీపీ ధనంజయ నాయుడు, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు రామచంద్ర నాయుడు, ప్రత్యేక అధికారి మురళీధరమూర్తి, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యాదమరి మండలంలో..

యాదమరి, జనవరి 2: సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. యాదమరిలో జరిగిన సభలో ఆమె పాల్గొన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో తుకారాం, తహసీల్దార్ రెడ్డెప్ప, ఎంపీడీవో పారిజాతం, ఎస్‌ఐ మనోహర్, అగ్రికల్చరల్ ఏవో వాణి, ట్రాన్స్‌కో ఏఈ రాజా, హౌసింగ్ ఏఈ గుణశేఖర్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తవణంపల్లె, జనవరి 2: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు. మండలంలోని కారకాంపల్లె, పల్లెచెరువు, ఈచనేరి, వెంగంపల్లె పంచాయతీల్లో జరిగిన జన్మబూమి సభల్లో ఆమె మాట్లాడారు. ఎంపీపీ సరళకుమారి నేతృ త్వం వహించారు. మండల ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, జడ్పీటీసీ వెంకటేష్‌చౌదరి, వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు, అర్ధగిరి ఆలయ చైర్మన్ జెట్టిపల్లె శ్రీనివాసులు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, ఎస్‌ఐ ఉమామహేశ్వరావు, నాయకులు, అమరేంద్రనాయుడు, గణపతినాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

గంగాధరనెల్లూరు: రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆనగంటి హరికృష్ణ అన్నారు. మండలంలో బాలగంగనపల్లె, సిద్ధేశ్వరకొండ, వీరకనెల్లూరులో సర్పంచ్‌లు దేవరాజులు, అనురాధ, ఇందిరమ్మ అధ్యక్షతన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, 27 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ నేతలు ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, వెంకటేశ్, ఇందిరమ్మ, సుధాకరరెడ్డి, దేవసుందరం, మం డల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఎంపీడీవో శైల, తహసీల్దార్ సుశీల, ఎస్‌ఐ రాజశేఖర్, ఉపాధి హామీ ఈసీ మధుసూదన్ నాయుడు, వెలుగు ఏపీఎం ఫరీద్‌మస్తాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటల్లోపే ముగిసిన సభలు

చిత్తూరు కల్చరల్, జనవరి 2: మండలంలోని బీఎన్‌ఆర్ పేట, కుర్చివేడు పంచాయతీల్లో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. రెండు గంటల్లో అధికారులు సభలు ముగించేశారు. రోజుకో అంశంపై చర్చించ కుండా సభలు ముగించారు. పింఛన్లు, రేషన్ కార్డులు ఎంపీపీ సునీత పంపిణీ చేశారు. కార్డు రాలేదని కొంతమంది ఫిర్యాదు చేశారు. బీఎన్‌ఆర్‌పేటలో రెండు, కుర్చివేడులో నాలుగు రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, ఏవో శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌లు నీలకంఠం నాయుడు, శోభ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పాలసముంద్రంలో..

వరదుర్గాపురంలో రేషన్ కార్కుడలు, సంక్రాంతి కానుకలను ఎంపీపీ సునీత పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిట్టిబాబు, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, ఎంపీడీవో రుక్మిణమ్మ, తహసీల్దార్ మోహన్‌వల్లి, సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, ఏఈలు మునిరాజ్, సత్యనారాయణ, వైద్యులు వినాయకబాబు, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఐ జయప్ప పాల్గొన్నారు.

గుడిపాల మండలంలో..

గుడిపాల, జనవరి2: మండలంలోని చిత్తపార, బండపల్లె, వెప్పాలమానుచేనుల్లో జన్మభూమి సభలు ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ బెన్నిరాజ్ నిర్వహించారు. చిత్తపారకు బస్సు రోజూ నడపాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సాయినాథ్, మాజీ జడ్పీటీసీ బాలాజీనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు కమలేష్‌బాబు, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, టీడీపీ ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, మాజీ ఎంపీపీ నాగరాజ్‌యాదవ్, సర్పంచ్‌లు సౌందర్య, గీత, షణ్ముగం, వైద్యాధికారి లావణ్య పాల్గొన్నారు.

పూతలపట్టు మండలంలో..

పూతలపట్టు: మండలంలో అయ్యప్పగారిపల్లె, పా టూరు, ఈసీపల్లెలో సభలు నిర్వహించారు. సభలో ఎంపీపీ మాట్లాడుతూ జన్మభూమి ద్వారా అన్ని అర్జీలు పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్పగారిపల్లెలో టీడీపీ మాజీ కన్వీనర్ రాఘవులు నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్ నాయుడు, జడ్పీటీసీ వనజ, సింగిల్ విండో అధ్యక్షుడు కాంతారావు, ఇంద్రసేన నాయుడు, నియోజకవర్గం, మండల ప్రత్యేకాధి కారులు యుగంధర్, వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీటీసీ శైలజ, మండల టీడీపీ కన్వీనర్ దొరబాబు చౌదరి, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు మురళీమోహన్, హిమగిరి నాయుడు, ఏకాంబరం, రామచంద్ర నాయుడు, సర్పంచులు పాల్గొన్నారు.

చిత్తపారలో ట్రాన్స్‌కో అధికారులపై ప్రజల ఆగ్రహం

తమ కాలనీలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పా టు చేయాలని మూడు నెలలుగా అడుగుతున్న పట్టించుకోవడంలేదని చిత్తపారలో జరిగిన సభలో ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మాజీ జడ్పీటీసీ బాలాజీనాయుడు జోక్యం చేసుకొని రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంలో కాలనీవాసులు శాంతించారు.



తాటిమాకులపల్లె సభలో మాట్లాడుతున్న గీర్వాణి



కారకాంపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి.



సిద్ధేశ్వరకొండలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆనగంటి హరికృష్ణ



కుర్చివేడులో పిల్లలకు పౌష్టికాహారం తినిపిస్తున్న ఎంపీపీ సునీత



యాదమరిలో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ సునీత



పూతలపట్టు సభలో మాట్లాడుతున్న ఎంపీపీ వీణ

సంక్షిప్త వార్తలు

పార్కింగ్ రుసుం వసూలు బాధ్యత పంచాయతీదే

ఐరాల (కాణిపాకం), జనవరి 2 : కాణిపాకం పంచాయతీ పార్కింగ్ రుసుం బాధ్యత పంచాయతీ, ఆలయం నిర్వాహకులదేనని పంచాయతీ కార్యదర్శి కుసుమ కుమారి తెలిపారు. పంచాయతీ పార్కింగ్ రుసుం వసూలుపై కోర్టులో కేసు నడుస్తున్నందున, కోర్టు తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

గుడిపాల ఎస్‌ఐగా విక్రమ్



గుడిపాల, జనవరి 2: గుడిపాల ఎస్‌ఐగా విక్రమ్‌ను మంగళవారం బాధ్యతలు చేప ట్టారు. ఇక్కడి ఎ స్ ఐ చంద్రశేఖర్ అమరావతిలో జరిగే శిక్షణకు వెళ్లడంతో ఆయన స్థానంలో నగరి ఎస్‌ఐ విక్రమ్‌ను ఇక్కడ నియమించారు.

'జన్మభూమి'లో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

చిత్తూరు సిటీ, జనవరి2: జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని జిల్లా సీపీఎం కార్యదర్శి చల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించి సీపీఎం జిల్లా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ గృహాలు, రేషన్ కార్డులు, పంఛన్లు మంజూరు చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అధికారులు పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరారు. సీపీఎం డివిజనల్ కార్యదర్శివర్గ సభ్యులు చైతన్య మాట్లాడుతూ చిత్తూరు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయకుండా ఎన్ని జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించినా ప్రయోజనం లేదన్నారు. జిల్లా ప్ర భుత్వ ప్రధాన వైద్యశాలలో పారిశుధ్యంపై దృష్టిసారించాలన్నారు. డివిజన్ అధ్యక్షడు డి.ప్రసాద్ మాట్లాడుతూ గాంధీ విగ్రహం నుంచి వేలూరు రోడ్డు వెడల్పు చేయకుండానే రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యల ఉత్పన్నవవుతున్నాయన్నారు. సమావేశంలో జిల్లా నాయకుడు సురేంద్ర, నేతలు గణపతి, ఉమాపతి, దాము తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ డీసీకి శుభాకాంక్షలు

చిత్తూరు సెంట్రల్, జనవరి 2: ఎక్సైజ్ జిల్లా డెప్యూటీ కమిషనర్ నాగలక్ష్మిని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసారు. సంఘం అధ్యక్షుడు జవహర్‌బాబా, ఉపాధ్యక్షుడు నీలకంఠారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సహాయ కోశాధికారి సందీప్, కోశాధికారి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లీలారాణి, ఈసీ మెంబరు తిరుపతయ్య ఉన్నారు.

చిత్తూరు

కంగ్రాట్స్ సార్!

చిత్తూరు కల్చరల్, జనవరి 2: దేశంలో టాప్ టెన్ ఐఏఎస్‌ల్లో స్థానం పొందిన సందర్భంగా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్నను మాజీ కౌన్సిలర్ పార్థసారధినాయుడు అభి నందించారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌కు శాలువాతో కప్పి మంగళ వారం సత్కరించారు. జిల్లా అభివృద్ధి కలెక్టర్ చేస్తున్న కృషిని ఆయన కొనియా డారు. ఆల్ ఇం డియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక నాయకులు మునస్వామి, రామచం ద్రయ్య, కృష్ణయ్య, బాబు, దామోదరం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రద్యుమ్నను సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ పార్థసారధినాయుడు

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'





జన్మభూమి-మా ఊరు కార్యక్రమ సందేశాన్ని చదివి వినిస్తున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు- ఉత్తమ ప్రతిభా విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ

చిత్తూరు, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేయర్ కఠారి అనురాధ, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ అన్నారు. ఒకటో డివిజన్‌లోని ముత్తిరేవుల పంచాయతీ కార్యాలయం వద్ద, రెండో డివిజన్‌లోని మురకంబట్టు అగ్రహారం పిళ్ళారిగుడి, మూడో డివిజన్‌లోని దొడ్డిపల్లె హైస్కూల్, నాలుగో డివిజన్‌లోని కట్టమంచి కాళియమ్మ గుడి, ఆరో డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్‌లో సభలు మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్ళలో తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులకు అందజేస్తున్నామ న్నారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం, మార్కెట్ యార్డు ఛైర్మన్ మాపాక్షి మోహన్, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మహిళా డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, కార్పొరేటర్ శ్రీకాంత్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



సీమంతం చేస్తున్న మేయర్ కఠారి హేమలత



అధికారులను నిలదీస్తున్న మహిళలు

శ్మశానానికి స్థలం ఇవ్వలేదు

చిత్తూరు, జనవరి 2: కాలనీలో శ్మశానికి ఇటుకల ఫ్యాక్టరీ వద్ద ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో నా లుగు ఎకరాలిస్తామని చెప్పి రెవెన్యూ అధికారులు సర్వే చేసి, ఇంత వరకు ఎందుకు కేటాయించలేదని 5వ డివిజన్‌లోని కామేశ్వర్‌నగర్, పోలీసుకాలనీ వాసులు జన్మభూ మి సభలో అధికారులను నిలదీశారు. పోలీసుకాలనీలో ఎంఈఓ సుబ్బరాయులు, ఏఎస్‌వో సౌందర్‌రాజన్, ఇతర అధికారులు సభను నిర్వహించారు. సమస్యలపై సభలో కాలనీ వాసుల ఏకరువుపెట్టారు. రోడ్లు, మురుగుకాల్వలు లేవని చెప్పినా అధికారుల పట్టించుకోవడం లేదని వాపో యారు. రేషన్‌కార్డులకు, పింఛన్ల కోసం తిరిగి తిరిగి అలసిపోతున్నామన్నారు. శ్మశానానికి స్థలం కేటాయిస్తే అధికార పార్టీకి చెందిన వారు వద్దని చెప్పడంతో ఆపేశారని కాలనీవాసుల ఆరోపించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. సీఎం ప్రసంగాన్ని చదివి అధికారులు సభను కానిచ్చేశారు.

పండుగలా 'జన్మభూమి' జరపాలి

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: నియోజకవర్గంలో పది రోజుల నిత్యం పండుగ వాతావరణంలో జన్మభూమి- మా ఊరు సభలు విజయవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి సూచించారు. నియోజకవర్గస్థాయి నాయకులతో తన చాంబర్‌లో ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు పటిష్ఠ నాయకత్వంలో ప్రతిసవాళ్లను సదావకాశంగా భావించి ముందుకు కదలాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లను ప్రభుత్వం మంజూ రు చేసిందని, ఇంకా మిగిలిన వారుంటే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మార్చిలోగా నియోజకవర్గాన్ని సంపూర్ణ ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పాచిగుంట మనోహర్ నాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ, మండల అధ్యక్షుడు దేవసుందరం, పెనుమూరు జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు, ఎంపీపీ హరిబాబు నాయుడు, పాలసముద్రం, ఎస్‌ఆర్ పురం, కార్వేటినగరం, వెదురుకుప్పం జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

కార్మిక రాజ్యస్థాపనకు కృషిచేయాలి

చిత్తూరు సిటీ, జనవరి 2: కార్మిక రాజ్యస్థాపనకోసం కృషిచేయాలని కార్యకర్తలకు సీపీఐ నేత ఎం.విజయకుమార్ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్దన్‌ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయనకు పార్టీ కార్యాలయంలో మంగళవారం నివాళులర్పించారు.బడుగు, బలహీన వర్గాల ప్రగతికి రాజీలేని పోరాటం చేస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో బర్దన్ కీలకపాత్ర పోషించారన్నారు. సీపీఐ నేతలు ఎన్.ఉమాపతి, పి.గజేంద్ర బాబు, బీలాజీరావు, జలేంద్రన్, మోహన్‌సాయి, సంతోష్, విజయగౌరి, కుమారి, చిన్నదొరై కుమార్, దేవయాని, నాగరెడ్డెమ్మ పాల్గొన్నారు.



బర్దన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

ప్రజా సంకల్ప యాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్

యాదమరి. జనవరి 2: వైసీపీ అధినేత జగన్ నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక అంజిరెడ్డి కల్యాణ మండపంలో వైసీపీ నాయకులతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. జగన్ యాత్రలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు. సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షుడు ధనంజయరెడ్డి, సర్పంచ్‌లు మనోహర్‌రెడ్డి, అమలనాథన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అర్ధగిరి ఆలయానికి భోజనం ప్లేట్ల విరాళం



ప్లేట్లు అందజేస్తున్న దాత మంజునాథ్.

తవణంపల్లె, జనవరి 2: అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయానికి రూ.17 వేలు విలువ గల భోజనం ప్లేట్లను బెంగళూరుకు చెందిన మంజునాథ్ అందజేశారు. ఆలయ చైర్మX జెట్టిపల్లె శ్రీనివాసులకు అర్ధగిరిలో వాటిని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు గాంధీ, మునస్వామి, ఆశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసానికి విద్యాధి సుదీర్ఘస్వామి



సుదీర్ఘ స్వామి ఆశీస్సులందుకుంటున్న ఎమ్మెల్యే సత్యప్రభ

చిత్తూరు కల్చరల్, జనవరి 2: కర్ణాటక రాష్ట్రం ఉడిపిలోని పలిమార్ మట్ శ్రీకృష్ణ ఆలయంలోని విద్యాధి సుదీర్ఘ స్వామి మంగళవారం ఎమ్మెల్యే సత్యప్రభ నివాసాన్ని సందర్శించారు. స్వామి వారికి ఎమ్మెల్యే సత్యప్రభ పాద పూజ చేసి ఆశీర్వాదం పొందారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని తమ స్వగృహానికి విచ్చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంక్షేమ ఆర్థిక డైరక్టర్ వైవీ రాజేశ్వరి, భక్తులు పాల్గొన్నారు.


క్రీడలపైన ఆసక్తి చూపాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచX రాజేశ్వరమ్మ

తవణంపల్లె, జనవరి 2: విద్యార్థులు క్రీడలపైన ఆసక్తి చూపాలని సర్పంచX రాజేశ్వరమ్మ సూచించారు. గత నెల అరగొండ బాలుర ఉన్నతపాఠశాలలో పూతలపట్టు జోనX పరిధిలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం సర్పంచX రాజేశ్వరమ్మ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భువనేశ్వరి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కావ్యశ్రీకి ఘన సన్మానం



చిత్తూరు, జనవరి 2: వజ్ర వరల్డ్ రికార్డుకు ఎంపికైన కావ్యశ్రీకి మంగళవారం సన్మానం చేశారు. నగర పరిధిలోని సంజయ్ గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న నాలుగేళ్ళ చిన్నారి కావ్యశ్రీ 50 సెకన్లలో దేశ రాజధానుల పేర్లను చెప్పి వజ్ర వరల్డ్ రికార్డుకు ఎంపికైంది. ఈ చిన్నారిని మేయర్ కఠారి హేమలత, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, ఆర్డీవో కోదండరామిరెడ్డి సత్కరించారు. అంతకుముందు వజ్ర వరల్డ్ రికార్డు పోటీలు జరిగిన పుత్తూరులో కూడా ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, అధికారులు కావ్యశ్రీని అభినందించారు.

నేటి నుంచి జన్మభూమిపై సాంస్కృతిక కార్యక్రమాలు

చిత్తూరు, జనవరి 2: ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం నుంచి ఈ నెల 10వ తేది వరకు స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యు మ్న తెలిపారు. కార్యక్రమాలను విజయవం తం చేయాలని ప్రజలను కోరారు.

తెగ తాగేశారు !

» ఆఖరి వారంలో రూ.41 కోట్ల మద్యం అమ్మకాలు,

» గత ఏడాదితో పోల్చితే 25 శాతం ఎక్కువ

చిత్తూరు సెంట్రల్, జనవరి 2: నూతన సంవత్సర వేడుకలు జిల్లా వాసులకు కిక్ ఎక్కించాయి. మద్యం షాపులు, బార్లు మందుబాబులతో కిక్కిరి సాయి. గత ఏడాది కంటే 25 శాతం విక్రయాలు ఎక్కువే జరిగాయి. తిరుపతి డివిజన్‌లో 0.35 శాతం మద్యం విక్రయాలు అధికంగా జరిగాయి. గత ఏడాది వారాంతం కంటే ఈ ఏడాది వారాంతంలో మద్యం విక్రయాల ద్వారా రూ.40.71 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. డిసెంబర్ 31 రాత్రి మద్యం విక్రయాలకు, బార్ల నిర్వహణకు అదనంగా గంట సమయం పెంచడం కూడా ఆదాయం సమకూరడానికి తోడ్పడింది. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 430 మద్యం దుకాణాలు, 40 బార్లు ఉన్నాయి. రేణిగుంట డిపో నుంచి తిరుపతి డివిజన్‌కు, పూతలపట్టు సమీపంలోని వడ్డేపల్లె డిపో నుంచి చిత్తూరు డివిజన్‌లోని మద్యం దుకాణాలకు బార్లకు మద్యం సరఫరా అవుతోంది. రెండు డిపోల నుంచి 2016 డిసెంబరు చివరి వారంలో ఇండియన్ మేడ్ లిక్కర్ 79,646 కేసులు సరఫరా కాగా, 2017 డిసెంబరు చివరి వారంలో 83,936 కేసులు సరఫరా అయ్యాయి. అదే విధంగా 2016 డిసెంబరు వారాంతంలో ఇండియన్ మేడ్ లిక్కర్ 44,434 కేసులు సరఫరా కాగా, 2017 డిసెంబరు వారాంతంలో 56,047 కేసులు మద్యం సరఫరా అయ్యింది. ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుంటే 2016 డిసెంబరు చివరి వారంలో రూ.32.82 కోట్లు కాగా, 2017 డిసెంబరు చివరి వారంలోని రూ.40.71 కోట్లు ఆదాయం జిల్లా ఖజానాకు సమకూరింది. దీంతో 2016 డిసెంబరు వారాంతం ఆదాయం కన్నా 2017 డిసెంబరు వారాంతం ఆదాయం రూ.7.89 కోట్లు పెరిగింది.

25.12.2016 నుంచి 31.12.2016 వరకు రెండు డిపోల నుంచి సరఫరా అయిన మద్యం :

డిపో	ఐఎంఎల్ కేసులు	బీర్లు	అమ్మకాలు రూ.కోట్లలో
ఎక్సైజ్ డిపో చిత్తూరు-1	39,253	22,856	15.73
ఎక్సైజ్ డిపో చిత్తూరు-2	40,393	21,578	17.09
మొత్తం	79,646	44,434	32.82

25.12.2017 నుంచి 31.12.2017 వరకు రెండు డిపోల నుంచి సరఫరా అయిన మద్యం :

డిపో	ఐఎంఎల్ కేసులు	బీర్లు	అమ్మకాలు రూ.కోట్లలో
ఎక్సైజ్ డిపో చిత్తూరు-1	42,232	30,592	20.53
ఎక్సైజ్ డిపో చిత్తూరు-2	41,704	25,455	20.17
మొత్తం	83,936	56,047	40.71

పెనుమూరు కన్నికలకొండపై

జంట ఆత్మహత్యాయత్నం

పరిస్థితి విషమం

పెనుమూరు, జనవరి 2: పెనుమూరు కన్నికల కొండపై దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిపాలైన సంఘటన మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మండలంలోని అత్తిమాకులపల్లెకు చెందిన భాస్కర్‌కు నాలుగేళ్ల క్రితం పూనేపల్లెకు చెందిన భారతితో పెళ్ళి జరిగింది. ఇదే గ్రామానికి చెందిన పద్మకు వెదురుకుప్పం మండలం గంగుడుపల్లెకు చెందిన ఓ యువకుడితో పెళ్ళి జరిగింది. అయితే భాస్కర్, పద్మ తమ జీవిత భాగస్వాములతో తగాదా పడి అత్తిమాకులపల్లెలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నారు. అయితే వీరిరువురు సంవత్సరం కాలంగా ప్రేమించుకుని నెలన్నరక్రితం ఓ ఆలయంలో పెళ్ళి కూడా చేసుకున్నట్లు సమాచారం. దీంతో భాస్కర్ మొదటి భార్య భారతి పోలీసు కేసు పెట్టడంతో అతనిపై కుటుంబ సభ్యుల ఒత్తిడి పెరిగింది. మనస్తాపం చెందిన భాస్కర్, పద్మలు పెనుమూరు సమీపంలోని కన్నికలకొండపై గుళికలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు.

పరిస్థితి విషమించడంతో 108 అంబులెన్సులో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.




ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ భాస్కర్, పద్మ

ఆటో బోల్తా ఒకరి మృతి



రామకుప్పం, జనవరి 2: తమిళనాడు రాష్ట్రం వాణియంబాడీ ఘాట్ రోడ్డులో మంగళవారం ఉదయం ఆటో బోల్తా పడి రామకుప్పం మండలం సింగసముద్రానికి చెందిన ఆంజప్ప (38) దుర్మరణం చెందాడు. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆంజప్ప మంగళవారం ఉదయం బంధువులతో కలిసి వాణీయంబాడీ ఘాట్ రోడ్డులో గల పొన్నియమ్మ ఆలయానికి ఆటోలో బయలుదేరాడు. మార్గ మధ్యంలో ఆటో తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆంజప్పతో పాటు పలువురికి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలకు గురైన ఆంజప్ప ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలో మృతిచెందాడు..

వృద్ధురాలికి కలెక్టర్ చేయూత



పాకాల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న, జెసి గిరీష

పాకాల, జనవరి 2 : మండలంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ ప్రద్యుమ్న అనంతరం పాకాలలోని వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో తాత్కాలిక స్వీపరుగా పనిచేస్తున్న వృద్ధురాలు మంజుల, ఆమె మనవరాలు జ్యోత్స్నతో ఆత్మీయంగా మాట్లాడారు. వృద్ధురాలు కలెక్టరుకు తన దయనీయ స్థితిని వివరించారు. తన కూతురును అల్లుడు 13 సంవత్సరాల క్రితం చంపి పరారయ్యాడని దీంతో మనవరాలిని తన దగ్గరే పెట్టుకొని చదివిస్తున్నానని కుటుంబం గడవడం కష్టంగా వుందని, తనకు ఉండేందుకు ఇల్లు, వృద్ధాప్య పింఛను ఇవ్వాలని కలెక్టరును వేడుకున్నారు. స్పందించిన కలెక్టర్ అక్కడికక్కడ ఇంటిని, పింఛనును మంజూరు చేశారు. మనవరాలిని తిరుపతి ఎస్సీ రెసిడెన్సియల్ బాలికల వసతి గృహంలో చేర్పించాలని సాంఘీక సంక్షేమ శాఖ జెడి విజయకుమార్‌ను ఆదేశించారు. బీసీ కళాశాల వసతి గృహంలో అధ్వానంగా వున్న మరుగుదొడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని వార్డెన్లను మందలించారు.

నవరత్నాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తా


జగన్‌తో పాదయాత్రలో ఎమ్మెల్యే చింతల,ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాసంకల్ప యాత్రలో జగన్

వాల్మీకిపురం, జనవరి 2: తాను అధికారం లోకి రాగానే నవరత్నాల పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తానని వైసీపీ అధినేత జగన్ తెలిపారు.మదనపల్లె రూరల్ మండలం పూలవాండ్లపల్లె నుంచి మంగళవారం ఉదయం పాదయాత్ర ప్రారంభించిన జగX కాశీరావుపేట మీదుగా వాల్మీకి పురం చేరుకున్నారు.గాంధీ బస్టాండు వద్ద వైసీపీ జెండాను ఆవిష్కరించారు.భోజనానంతరం పునుగుపల్లె, విఠలం, చింతలవారిపల్లె క్రాస్, జమ్మళ్లపల్లె మీదుగా సాగిన జగన్ పాదయాత్ర సాయంత్రానికి చింతపర్తికి చేరుకుంది. మంగళవారం దాదాపు 14కిలోమీటర్లు నడిచిన జగన్ పాదయాత్రలో రాజంపేట, కడప ఎంపీలు మిథున్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, శ్రీకాంతX రెడ్డి, అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి ,ఎంపీపీ నక్కా చంద్రశేఖర్, జడ్పీటీసీలు శ్రీవల్లి, జయరామయ్య, వైసీపీ నేతలు నీళ్ల భాస్కర్, చింతల శివానందరెడ్డి, చింతల సాయికృష్ణారెడ్డి, శ్రీధర్‌రాయల్, శ్రీరామిరెడ్డి, హరీష్‌రెడ్డి, కేశవరెడ్డి, రవీంద్రనాథ రెడ్డి, చికెన్ మస్తాన్, ఆజాద్, రమణారెడ్డి, రవి, గాంధీపేట రఘు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి పాదయాత్ర ఇలా...

జగX పాదయాత్ర బుధవారం ఉదయం 8.45గంటలకు చింత పర్తిలో ప్రారంభమై పాతకోటపల్లె, బీదవాండ్లపల్లె మీదుగా టేకులకోన వరకు సాగుతుంది. మధ్యాహ్నం 3గంటలకు కలికిరి మండలంలోని క్రాస్‌రోడ్డుకు చేరుకుంటుంది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో జగX ప్రసంగిస్తారు. అనంతరం చెరువుముందరపల్లెలో రాత్రి బసచేస్తారు.

సంక్షిప్త వార్తలు

మిట్స్‌లో అడ్వాన్X ్సడ్ కాంక్రీట్ టెక్నాలజీ ల్యాబ్ ప్రారంభం


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ యువరాజ్

కురబలకోట, జనవరి 2: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ విభాగంలో రూ.34లక్షలతో ఏర్పాటు చేసిన అడ్వాన్X ్సడ్ కాంక్రీట్ టెక్నాలజీ ల్యాబ్‌ను మంగళవారం ప్రిన్సిపాల్ యువరాజ్ ప్రారంభించారు. ఈ ల్యాబ్ ఏర్పాటుతో పీహెచ్‌డీ, ఎంటెక్, బీటెక్ చదువుతున్న విద్యార్థులు పరిశోధనలు సులభంగా చేసుకోవచ్చు. ల్యాబ్‌లో అత్యాధునిక పరికరాలు యూనివర్సెల్ టెస్టింగ్ మిషన్, సెల్ఫ్ కాంట్రాక్టింగ్ కాంక్రీట్, మఫిల్ ఫ్యార్క్ ట్యూబ్ తదితర పరికరాలను అందుబాటులో ఉంచారు. దీని ద్వారా భవన నిర్మాణాలు, వాటి నాణ్యత తెలుసుకోవచ్చు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి.పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరుకు జగన్...!?

తిరుపతి నగరం, జనవరి 2: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన పాదయాత్రలో స్వల్ప మార్పులు చోటుచేసుకోనున్నట్లు తెలిసింది. జిల్లాలో సుమారు 20 రోజుల పాటు తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పీలేరు, పలమనేరు, గంగాధరనెల్లూరు, చంద్రగిరి, నగరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పరిధిలో 260 కిలోమీటర్ల మేర నడిచేలా తొలుత షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. తాజాగా ఈ తొమ్మిదింటితో పాటు చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర చేపట్టాలని జిల్లా పార్టీ పట్టుపడుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మనకోడి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

డీసీసీబీ సీఈవో శంకర్ బాబు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన కోడి' పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ సీఈవో శంకర్ బాబు సూచించారు. స్థానిక డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పథకం లబ్ధిదారుల వర్క్‌షాప్‌నకు ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. నాబార్డు సౌజన్యంతో 'మన కోడి' పథకం కింద 240 మందికి యూనిట్లు మంజూరు చేశామన్నారు. యూనిట్ ధర రూ.3.56 లక్షలు కాగా, తొలి విడతగా పౌల్ట్రీ షెడ్స్ నిర్మాణాకి కోసం రూ. లక్ష విడుదల చేశామని, మిగిలిన మొత్తాన్ని విడతలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఈ పథకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీఏ డెయిరీ ఏపీడీ ఆరీఫ్, సత్య, డీసీసీబీ జీఎం మనోహర్ గౌడ్ సూచించారు. వర్క్‌షాప్‌లో ఏజీఎంలు, వందమంది లబ్ధిదారులకు పాల్గొన్నారు.


వర్క్‌షాపులో డీసీసీబీ సీఈవో శంకర్ బాబు, ఇతర అధికారులు

గోల్డెన్‌వ్యాలీ ప్రిన్సిపాల్‌కు జాతీయ అవార్డు


అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ నారాయణన్ మాదేషన్

కురబలకోట, జనవరి 2: అంగళ్లు సమీపంలోని గోల్డెన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు జాతీయ స్థాయి 'బెస్ట్ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2017' అవార్డు వచ్చింది. కళాశాలలో విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని భారత ప్రధానమంత్రి కార్యాలయం ద్వారా ఈ అవార్డును అందజేయడం జరుగుతోంది. గోవాలో జరిగిన వర్క్‌షాపులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణన్ మాదేషన్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు సాధించిన ప్రిన్సిపాల్‌ను కరస్పాండెంట్ ఎన్వీ రమణారెడ్డి, తదితరులు అభినందించారు.

ఎన్టీఆర్ వ్యక్తిగత కార్యదర్శి మృతి


నటరాజ్ (ఫైల్‌ఫొటో)

బి.కొత్తకోట, జనవరి 2: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన చిత్తూరు జిల్లా బి.కొత్తకోట వాసి నటరాజ(54) అనారోగ్యంతో సోమవారం రాత్రి తిరుపతి రుయాలో మృతి చెందారు. ఆయన పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వద్ద వ్యక్తిగత కార్యదర్శిగా, మరో ఇద్దరు మంత్రుల వద్ద కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఆయన మృతి చెందడంతో తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, పర్వీన్ తాజ్, మాజీ జడ్పీటీ సీ కనకంటి రెడ్డెప్ప, నాయకులు నారాయణస్వామిరెడ్డి, నాగరాజు, సిద్ధప్పనాయుడు, లారీ అయూబ్, కనకంటి ప్రసాద్, తదితరులు నివాళులర్పించారు. కాగా నటరాజ్ కుటుంబాన్ని టీడీపీ ఆదుకుంటుందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

వేము ఆర్‌అండ్‌డీ డైరెక్టర్‌కు అవార్డు ప్రదానం

పూతలపట్టు, జనవరి 2: మండలంలోని వేము ఇంజినీరింగ్ కళాశాల ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ ఆనంద్‌కుమార్‌కు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ (ఐవోఎస్‌ఆర్‌డీ) యంగ్ సైంటిస్టు అవార్డు అందజేసింది. చెన్నైలో జరిగిన ఆ సంస్థ 42వ వార్షికోత్సవంలో అవార్డు అందుకున్నారని కళాశాల చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. 'రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ఆటోమేటిక్ బ్రేకింగ్ సిస్టమ్ ఇన్ లైట్, ట్రెస్సెడ్ డ్రైవ్' అనే అంశంపై ఆనంద్ పరిశోధన చేశారన్నారు. ఈ పరిశోధనలో ఆయనకు వెంకటరమణ, భాస్కర్ సహకరించారని తెలిపారు. వేము కళాశాలకు అవార్డుపై చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ సురేంద్ర బాబు, ప్రిన్సిపాల్ కేవీఎన్‌వీఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న ఆనంద్ కుమార్

ముగ్గురు తహసీల్దార్ల బదిలీ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: జిల్లాలో ముగ్గురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ జాయింట్ కలెక్టర్ గిరీషా ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ 'డి' సెక్షన్ సూపరింటెండెంట్ బి.కులశేఖర్‌ను పూతలపట్టు, నిమ్మనపల్లె తహసీల్దార్ ఎం.లోకేశ్వరిని ఆర్‌సీపురం, కలెక్టరేట్ 'జి' సెక్షన్ సూపరింటెండెంట్ జీసీ వెంకటేశ్వర్లును పుత్తూరు తహసీల్దార్‌గా బదిలీ చేశారు. నిమ్మనపల్లె డీటీ కె. లలితకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


గరుడ వాహన సేవ


కాణిపాకంలో పున్నమి గరుడ సేవ

ఐరాల(కాణిపాకం): కాణిపాకం వరదరాజ స్వామి ఆలయంలో మంగళవారం పున్నమి గరుడసేవ మంగళ వారం వైభవంగా నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చే శారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి గరుడ వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈవో పూర్ణచంద్ర రావు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రమేష్ తదితరులు నేతృత్వం వహించారు.

అర్ధగిరిలో..

తవణంపల్లె, జనవరి 2:అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చందనాలంకరణలో స్వామిని దర్శించుకుని భక్తులకు పులకించిపోయారు. సుదర్శనహోమం, ప్రాకారోత్సవం ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమానికి ఆలయ చైర్మX జెట్టిపల్లె శ్రీనివాసులు, ఈవో రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం

చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్నీ సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





ఆకలి.. అన్నవాడికి కడుపునిండా అన్నం పెట్టడం అతడి అలవాటు. రోజుకు నలుగురికి మాత్రమే కడుపునింపే శక్తి అతడిది. అక్కడితో ఆగకుండా మరికొంత మంది అన్నార్తులకు ఆసరాగా నిలవాలనుకున్నాడు. 'అమ్మఒడి' పేరిట ఓ ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేశాడు. తనలాగా అన్నదాతలుగా మారేవారికి ఓ వేదిక అయ్యాడు తిరుపతికి చెందిన గోపాలకృష్ణన్ అలియాస్ గోపాల్.

అన్నం పెట్టే అమ్మఒడి

- తిరుపతి అర్బన్

మాది తిరుపతిలోని మంచాల వీధి. నలభైఏళ్లుగా మా కుటుంబం టిఫిన్ సెంటర్‌తో జీవనం సాగిస్తోంది. ఆరేళ్ల కిందట మా కుటుంబానికి జరిగిన యాక్సిడెంట్ ఘటన నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. కొద్దిరోజులు వైరాగ్యం నుంచి బయటపడి సామాజిక సేవ వైపు ఆకర్షితుడినయ్యాను. అక్షయక్షేత్రం, అభయ క్షేత్రం వంటి అనాథ శరణాలయాలకు వెళ్లి అన్నం పెట్టి వచ్చేవాడిని. వారి కళ్లల్లో ఆనందం చూసి ఆ రోజంతా హాయిగా గడిపేవాడిని. ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు కొనసాగించాలని నిర్ణయించుకున్నా. దీనికోసం నా ఒక్కడి ఆర్థికస్థోమత సరిపోదు. సహృదయ దాతలు మరికొంతమంది ముందుకు వస్తే అది సాధ్యమవుతుందనుకున్నా. మిత్రుల సూచనలతో 'అమ్మఒడి' ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశా.

'అమ్మఒడి'లో ఏంజరుగుతుంది?

ఎవరైనా ఫంక్షన్ చేస్తున్నప్పుడు అతిథులకు భోజనాల కోసం క్యాటరింగ్‌కు ఆర్డర్ ఇస్తుంటారు.అయితే నా కోరిక ఏందంటే మరో పదిమందికి అదనంగా భోజనాలు తెప్పించమని కోరుతున్నా. మాకు ఫోనుచేస్తే వాహనంలో మేమే దాతలు కోరుకున్నచోటకు వెళ్లి వితరణ చేసి వస్తాం.లేదంటే అమ్మఒడి కోసం కొనుగోలు చేసిన వాహనాన్ని వారి వేదిక వద్దకుపంపుతాం. చాలామంది మిగిలిపోయిన ఆహారం ఉందని సమయం గడిచిపోయాక ఫోన్ చేస్తుంటారు. రాత్రి11 గంటలపైన ఆహారం మిగిలిపోయిందని చెబితే ఉపయోగం ఉండదు కదా.అందువల్ల దాతలను నేను కోరుకునేది ఒక్కటే. మామూలు సమయానికే ఫోన్ చేస్తే బాగుంటుంది.

తర్వాత అర్థం చేసుకున్నారు

టిఫిన్ సెంటర్‌లో వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోతుంది. అలాంటిది సామాజిక సేవ అంటూ తిరగడంతో తొలుత కుటుంబసభ్యులు ముభావంగా ఉన్నారు. అదీగాక అమ్మఒడికోసం వాహనం కొనేందుకు బంగారు గొలుసు,ఉంగరాన్ని కుదవపెట్టాల్సి వచ్చింది. ఆంధ్రాబ్యాంకులో రుణం తీసుకున్నా. కొన్ని రోజుల తర్వాత అమ్మఒడికి వస్తున్న స్పందన చూసి కుటుంబ సభ్యులూ సంతోషం వ్యక్తంచేస్తున్నారు. జనవరి1న రుయాస్పత్రి ప్రాంగణంలో అన్నార్తులకు అన్నదానం చేశాం.



▸ ఆదర్శంగా నిలుస్తున్న గోపాల్

'అమ్మఒడి'కి నేపథ్యమిదీ

2012లో బోయకొండ గంగమ్మను దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా కారులో వెళుతుండగా పెద్ద యాక్సిడెంట్ జరిగింది. కారు నుజ్జునుజ్జయింది. అది పెద్ద యాక్సిడెంట్ జోన్. అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణంతో బయటపడిన సందర్భాల్లేవు. అదృష్టం కొద్దీ అందులో ప్రయాణిస్తున్న వారందరూ సురక్షితంగా బయటపడ్డారు. అది పునర్జన్మగా భావించారు. తర్వాత ఆ కుటుంబ యజమానికి రెండు రోజులు నిద్రపట్టలేదు. 'కన్నుమూస్తే మరణం, కన్నుతెరిస్తే జననం. రెప్పపాటే జీవితం' అన్న సూక్తి పదే పదే అతడి మదిని కదిలించేది. ఈమాత్రం జీవితానికి ఎందుకింత ఆరాటం అనుకున్నాడు. బతికినన్ని రోజులు తోచిన సాయం చేయాలనుకున్నాడు. ఆకలిగొన్నవారికి ఒక్కపూట అన్నం పెట్టలేమా? అని అనుకున్నాడు. తిరుపతిలోని పలు అనాథాశ్రమాలకు వెళ్లి అప్పుడప్పుడు తన టిఫిన్ సెంటర్‌నుంచి ఆహారం తీసుకెళ్లితీసుకుని వెళ్లి ఇచ్చేవాడు. అక్కడి అనాథలు ఎంతో ఇష్టంగా తింటుంటే సంతృప్తి చెందేవాడు. అయితే ప్రతి రోజూ ఇలాంటి పనిచేయాలనుకున్నాడు. సన్నిహితుల సూచనలతో 'అమ్మఒడి' ఏర్పాటుచేశాడు.



రుయాస్పత్రి వద్ద నిరుపేదలకు వాహనంలో అన్నం తరలింపు

అమ్మఒడి వాహనం కోసం 96422 23235 నెంబరుకు సంప్రదించవచ్చు.

ముద్దొచ్చేలా ఎద్దులకు సింగారం

రంగురంగుల ముకుతాళ్లు, దిష్టితాళ్లు, ఘల్లు ఘల్లు మువ్వలు

పండుగ సందడి

సంక్రాంతి పర్వదినాల్లో మూడో రోజైన కనుమ పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఏడాది పొడవున వ్యవసాయంలో చేదోడుగా ఉన్న పశువులను రైతులు రకరకాల అలంకరణ సామగ్రితో, మువ్వలతో, రంగురంగుల తాళ్లతో సింగారించి మురిసిపోతారు. కనుమ పండుగ రోజున పశువులకు ఒళ్లంతా కడిగి శుభ్రం చేసి కొమ్ములు జివిరి, రంగులు వేసి చెమ్కీ చల్లి కుప్పెలు వేసి బెలూన్లు కట్టి మెడతాళ్లకు గజ్జెలు, శరీరంపై బుర్కీలు వేస్తారు. పశువుల కాళ్లకు, మెడకు కట్టిన రంగుల తాళ్లకు ఉన్న మువ్వలసవ్వడి విని రైతులు పరవశించిపోతారు. మువ్వల మెడతాళ్లు, దిష్టిదోష నివారణకు నల్లని తాళ్లు, విక్రయించడానికి వ్యాపారులు పల్లెలకు వచ్చి సంతల్లో కొలువుతీరుతారు. అనంతపురం జిల్లా రాయదుర్గంకు చెందిన రవి జిల్లా అంతా తిరుగుతూ వారపుసంతల్లో పశువులు తాళ్లు, ఇతర అలంకరణ సామగ్రి విక్రయిస్తుంటాడు. ఈ సీజన్‌లోనే తమకు వ్యాపారం బాగుంటుందని రైతు నేస్తాలైన పశువులకు అలంకరణ సామగ్రి విక్రయించడం తమకు ఎంతో ఆనందాన్నిస్తుందని రొంపిచర్లకు వచ్చిన రవి తెలిపాడు.

- రొంపిచర్ల



రొంపిచెర్ల వారపుసంతలో పశువుల అలంకరణ సామగ్రిని అమ్ముతున్న రవి →

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
   a) Open Closed Principle
   b) Open Class Principle
   c) Organized Closed Principle
   d) None of These
11. **LSP stands for:**
   a) Local Substitution Principle
   b) Liskov Substitution Principle
   c) Labeled Substitution Principle
   d) None of These
12. **DIP stands for:**
   a) Domain Inversion Principle
   b) Diodic Inversion Principle
   c) Dependency Inversion Principle
   d) None of These
13. **ISP stands for:**
   a) Interface Segregation Principle
   b) Internet Segregation Principle
   c) Informal Segregation Principle
   d) None of These
14. **OOP was practiced in the:**
   a) 1970s b) 1980s
   c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
   a) 1930s b) 1960s
   c) 1950s d) None of These
16. **Full form of DOS:**
   a) Disk Operating System
   b) Disk Operating Software



   c) Digital Output System
   d) None of These
17. **DOS file names are restricted to:**
   a) 5 Characters
   b) 6 Characters
   c) 8 Characters
   d) None of These
18. **OLE stands for:**
   a) Operational Linking and Enabling
   b) Object Linking and Enabling
   c) Object Linking and Embedding
   d) None of These
19. **Which shows the name of file:**
   a) Title Bar b) Menu Bar
   c) Standard Tool Bar
   d) None of These
20. **Open, Print and Save display on:**
   a) Menu Bar b) Standard Tool Bar
   c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
   a) Menu Bar b) Formatting Tool Bar
   c) Standard Tool Bar
   d) None of These
22. **Presentations made on:**
   a) MS Word b) MS Excel
   c) MS Power Point
   d) None of These
23. **Slides prepares in:**
   a) MS Word b) MS Power Point
   c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
   a) Data Base Management System
   b) Document Base Management System
   c) Digital Base Management System
   d) None of These
25. **RDBMS means:**
   a) Relational Data Base Management System
   b) Reliable Data Base Management System
   c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
   a) World Wire Web
   b) World Wide Web
   c) World Width Web
   d) None of These
27. **Full form of IP:**
   a) Internet Programming
   b) Internet Protection
   c) Internet Protocol
   d) None of These
28. **PPP stands for:**
   a) Point Power Protocol
   b) Point to Point Protocol
   c) Power Point Presentation
   d) None of These
29. **URL is:**
   a) Uniform Resource Locator
   b) Universal Region Locator
   c) Uninterrupted Resource Locator
   d) None of These
30. **KVM stands for:**
   a) Keyboard Verstality in Mouse
   b) Keyboard, Video, Mouse
   c) Keyboard, Video, Music
   d) None of These
31. **SAN refers to:**
   a) Storage Area Network
   b) Sample Annual Numbers
   c) Search Access Network
   d) None of These
32. **Full form of COMPUTER is:**
   a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
   b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
   c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
   d) None of These
33. **COBOL is:**
   a) Common Business Oriented Language
   b) Computer Basics in Other Language
   c) Computer Business Oriented Language
   d) None of These
34. **Ctrl + A is for:**
   a) To Save b) To Select Whole Area
   c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
   a) To Italic b) To Redo
   c) To Save d) None of These
36. **SIM means:**
   a) Speed In Mobile
   b) Special Identity Module
   c) Subscriber Identity Module
   d) None of These
37. **CPU is:**
   a) Control Processing Unit
   b) Computer Programming Unit
   c) Central Processing Unit
   d) None of These
38. **Cable TV network is example of:**
   a) MAN b) LAN
   c) VAN d) None of These
39. **RAM stands for:**
   a) Read Access Memory
   b) Random Access Memory
   c) Rewritable Access Memory
   d) None of These
40. **ROM stands for:**
   a) Read Operating Memory
   b) Random Oriented Memory
   c) Read Only Memory
   d) None of These
41. **Which device connects LAN to Internet :**
   a) HTML b) Bridge
   c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
   a) Drawing a Picture
   b) Talking On the Phone
   c) Writing a Letter
   d) None of These
43. **What do you do to start the slide show:**
   a) Click on Go
   b) Click on Slide Show Icon
   c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
   a) Ctrl + K b) Ctrl + T
   c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
   a) Ctrl + = b) Ctrl + -
   c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
   a) Ctrl + = b) Ctrl + -
   c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
   a) Ctrl + H b) Ctrl + K
   c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
   a) Press Shift + F7 b) Press F7
   c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
   a) Ctrl + F b) Ctrl + G
   c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
   a) Ctrl + H b) Ctrl + F
   c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

10th Biology

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.


The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

పలమనేరు



187 పశువులకు వైద్య పరీక్షలు

పెద్దపంజాణి జనవరి 2 : జన్మభూమి కార్యక్రమం సందర్భంగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం నిడి గుంటలో 187 పశువులకు వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల పశువైద్యాధికారి వెంకట ముని నాయుడు ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పాడి రైతులకు తగు సూచనలు చేశారు.

స్వర్ణాంధ్రప్రదేశX గా మార్చడమే సీఎం లక్ష్యం







చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఆర్వీఎస్ బోస్, పెద్దపంజాణి జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, కమ్మనపల్లెలో మాట్లాడుతున్న నెథానియల్

పలమనేరు, జనవరి 2 : నవ్యాంధ్రప్రదేశX ను స్వర్ణాంధ్రప్రదేశX గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని టీడీపీ రాష్ట్ర కోశాధికారి ఆర్వీఎస్ బోస్ అన్నారు. మంగళవారం పలమనేరు మున్సిపాలిటీలోని గొబ్బిళ్ళకోటూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం పలమనేరు మున్సిపాలిటీలోని 1, 2, 3 వార్డులో అధికారులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలమనేరు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మున్సిపల్ వైస్ ఛైర్మనX చాంద్‌బాషా, తహసీల్దార్ శ్రీనివాసులు, కౌన్సిలర్ వెంకటమ్మ, టీడీపీ నాయకులు అమ్ములు, విజయశేఖర్, వీరప్ప, సుబ్రహ్మణ్యం గౌడు, సుబ్బనాగయ్య, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి, జనవరి 2 : పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట, ముదరంపల్లెల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. శివాడిలో తాగునీటి సమస్యపై చర్చకు వచ్చింది. జడ్పీ నిధులు రూ.2 లక్షల సహాయంతో సమస్య పరిష్కరిస్తామని జడ్పీటీసీ సులోచన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ సురేంద్ర, ఎంఈవో హేమలత, ఏపీఎం కృష్ణప్ప, నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు రోజా కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మనX సుధాకర్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు శ్రీరాములు, భానుప్రతాప్ రెడ్డి, రామకృష్ణ, మురహరిరెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజ, సుబ్రహ్మణ్యం, నందకుమార్, గణపతి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె జనవరి 2 : మండలంలోని

టీడీపీ కోశాధికారి ఆర్వీఎస్ బోస్

బేలుపల్లె, కమ్మనపల్లెలో మంగళవారం జన్మభూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నెథానియల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రాధమ్మ లబ్ధిదారులకు రేషనX కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా ఆర్థిక సాయం పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినుల చేత సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాధమ్మ, టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్‌గౌడు, సర్పంచులు విజయలక్ష్మీ, సుమిత్రమ్మ, ఎంపీటీసీలు వెంకటేష్, ఓబులేశు, ఎంపీడీవో రాజగోపాల్‌రావు, డీటీ కుమారస్వామి, ఎస్‌ఐ ఉమామహేశ్వరరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం జనవరి 2 : మండలంలోని మంగళపల్లె, జిల్లేడుపల్లె, తంబుగానిపల్లె, చీకూరుపల్లెల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో తుకారామ్, ఎంపీపీ సుచిత్ర మాట్లాడుతూ జన్మభూమి గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ నవీనX కుమార్, తహసీల్దార్ మురళీ, ఎంపీడీవో దయానందం, ఎస్‌ఐ నెట్టికంఠయ్య పాల్గొన్నారు. వంకరవారిపల్లెలో శ్మశాన భూమిని ఆక్రమించుకున్నారని శ్మశాన హద్దులుగా ఉంచిన రాతి బండలను పగులగొట్టారని ఆరోపిస్తూ గ్రామస్థులు ఎస్‌ఐ నెట్టికంఠయ్యకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమస్యలు జగనX దృష్టికి తీసుకెళుతాం



పలమనేరు, జనవరి 2 : పలమనేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ నెల 4వ తేది మహాసంకల్పం పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగనX దృష్టికి తీసుకెళ్తున్నట్లు సమన్వయ కర్తలు సీవీ కుమార్, రాకేష్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో పట్టణ కన్వీనర్ మండీ సుధా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పాదయాత్ర అనంతరం వైఎస్ జగనX పలమనేరు నియోజకవర్గంలో బస్సుయాత్ర ఉంటుందని తెలిపారు. ఎన్నికల వాగ్ధానాలు తుంగలోతొక్కి మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రూరల్ వైసీపీ అధ్యక్షుడు బాలాజీ నాయుడు, యూతX కన్వీనర్లు అక్బర్, సోమశేఖర్‌రెడ్డి, ఆకుల గజేంద్రనాయుడు, చిన్నారెడ్డి, చంద్రప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

బంగారుపాళ్యం, జనవరి 2 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న ఉచిత ఉపాధి శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం కోవాలని ఎంఈవో నాగేశ్వరరావు కోరారు. మండలంలోని కరిడివారిపల్లెలో మంగళవారం ఉపాధి అవకాశాలు- శిక్షణపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శేషాద్రి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది నుంచి మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణను మూడు నెలల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు శిక్షణా కార్యక్రమానికి హాజరు కావచ్చని కోరారు. మండల కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణానంతరం సర్టిఫికేట్లను మంజూరు చేస్తామన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించడానికే జన్మభూమి

పలమనేరు రూరల్, జనవరి 2 : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జన్మభూమి స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జగమర్లలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. అభివృద్ధికి కలసికట్టుగా సహకరిస్తామని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులైతే ఉన్నతస్థాయికి ఎదగవచ్చన్నారు. ఏవో వేణుగోపాల్ మాట్లాడుతూ రుణమాఫీ, ఇనX పుట్ సబ్సిడీ ఎవరికైనా రానట్లైతే అర్జీలు సమర్పిస్తే మంజూరయ్యేలా చూస్తామన్నారు. రైతులకు వ్యయం తగ్గించాలని రోటోవేటర్‌తో పాటు పలు పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులు వారి అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత, సర్పంచు రాధ, జడ్పీటీసీ శమంతకమణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాలాజీనాయుడు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో హర్మతX , హౌసింగ్ ఏఈ స్వామిదాసు, ఎంసీవో సిద్దారెడ్డితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు

గంగవరం, జనవరి 2 : గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విద్యారమ పేర్కొన్నారు. మంగళవారం కీలపట్ల, కొత్తపల్లెల్లో గ్రామసభలు నిర్వహించారు. కీలపట్లలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవిస్తే గ్రామసభలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. కొత్త రేషనX కార్డులు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్, తహసీల్దార్ జయచంద్ర, సర్పంచు సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు వెంకటరమణ, రహీంబాషా, హరి పాల్గొన్నారు.



కీలపట్లలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో విద్యారమ

సంక్షిప్త వార్తలు

ప్రమాద బాధితులను పరామర్శించిన ఆర్వీఎస్ బోస్



పలమనేరు జనవరి 2 : కల్లుపల్లె వద్ద లారీ ఆటోను ఢీ కొన్న ప్రమాదంలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను టీడీపీ రాష్ట్ర కోశాధికారి ఆర్వీఎస్ బోస్ పరామర్శించారు. ఆస్పత్రి వద్దకు వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడంతో పాటు తక్షణమే వారికి మెరుగైన వైద్యం కోసం తరలించాలని ఆస్పత్రి సిబ్బందిని కోరారు. ఘటనపై గంగవరం రూరల్ సీఐ మధుసూదనX రావును అడిగి తెలుసుకున్నారు.

అలెక్స్‌కు వైసీపీ నేతల నివాళి



పలమనేరు జనవరి 2 : పలమనేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో నివాసముంటూ పెయింటింగ్ చేసుకొని జీవనం గడుపుతూ మంగళవారం కల్లుపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అలెక్స్ కుటుంబాన్ని వైసీపీ పలమనేరు నియోజకవర్గ సమన్వయ కర్త రాకేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఆకుల గజేంద్ర, కౌన్సిలర్ శ్యామ్‌సుందర్ రాజ్, నాయకులు మూర్తి తదితరులు అలెక్స్ మృతదేహానికి నివాళులర్పించారు.

జగనX ను కలిసిన బీసీ సంఘ నాయకులు

బంగారుపాళ్యం, జనవరి 2 : వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనX రెడ్డిని సోమవారం రాత్రి పీటీఎం వద్ద బీసీ సంఘ నాయకుడు సురేంద్ర, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కుమార్‌రాజా ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో బీసీలకు ప్రధాన్యత నివ్వాలని, బీసీల సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

సినిమా గైడ్

పద్మశ్రీ ఎ/సి :ఎంసీఏ
వి.వి.మహల్ : ఒక్క క్షణం
మంజునాథ : 2 కంట్రీస్
రంగమహల్ : హలో

చెరువులో జారిపడి ఒకరి మృతి



కుప్పం రూరల్, జనవరి 2 : మేకలు మేత కోసం గౌనిచెరువు వద్దకెళ్ళి కాలు జారి గోవిందరాజులు (27) చెరువులో పడ్డాడు. కుప్పం ఎస్‌ఐ లోకేశ్ కథనం మేరకు... కూరమానపల్లెకు చెందిన గోవిందరాజులు సోమవారం సాయంత్రం కాలుజారి చెరువులో పడి ఈత రాక అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళ వారం గోవిందరాజుల మృతదేహం నీటిలో తేలడంతో కుప్పం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఆయన తెలిపారు.

ఇది సుబ్బన్న జన్మభూమి..!



రచ్చబండపై వడ్డెపల్లె అనుచరులతో కొలువుదీరిన సుబ్రమణ్యంరెడ్డి

కుప్పం, జనవరి 2 : జడ్పీ మాజీ ఛైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యంరెడ్డి తన వర్గీయులను కూడదీసే పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నారు. కుప్పం మండలం చీలేపల్లె పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన తన పూర్వ అనుచరులైన వైసీపీ కార్యకర్తలు, నాయకులు కొందరు మంగళవారం ఆయనను ఇంటివద్ద కలిసి సుబ్రహ్మణ్యంరెడ్డి వెంటే తాము నడుస్తామని సంఘీభావం ప్రకటించారు. కొన్ని రోజుల క్రితం అనూహ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన ఆయన, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర రాజధానిలో కలిసి వచ్చిన విషయం తెలిసిందే. ఇకాయన అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరడమే తరువాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 9, 10 తేదీల్లో కుప్పం పర్యటన సందర్భంగా ఆయన సమక్షంలో సుబ్రహ్మణ్యంరెడ్డి టీడీపీ కండువా కప్పుకోవడం దాదాపు ఖరారైంది. అయితే ఈలోగా తన వెంట వైసీపీ నుంచి ఎంతమంది నాయకులను, కార్యకర్తలను టీడీపీలోకి తీసుకు రానున్నారన్న అంశంపై భవిష్యత్తులో ఆయనకు ఆ పార్టీలో లభించబోయే ప్రాధాన్యతపై ఆధారపడివుంది. ఈ విషయాన్ని చంద్రబాబుతో చర్చల సందర్భంగా సుబ్రహ్మణ్యంరెడ్డికి ఆ పార్టీ ముఖ్య నాయకులు స్పష్టం చేసినట్లు సమాచారం. కుప్పంలో ఉన్న ఎంఎస్ఆర్ ప్రస్తుతం తన వర్గీయులను కూడదీసే పనిలో ఉన్నారు. అదే సమయంలో సుబ్రహ్మణ్యంరెడ్డి నిష్క్రమణ ప్రభావం వైసీపీ మీద ఏమాత్రం ఉండబోదని అధిష్ఠానానికి నిరూపించాల్సిన అవసరం కుప్పం నియోజకవర్గ కన్వీనర్ చంద్రమౌళిపై పడింది. ఆయన వర్గీయులు సైతం 'ఆట'ను ఇప్పటికే ప్రారంభించారు. వడ్డిపల్లెకు చెందిన గణేశ్ తోపాటు అదే గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు, చోటామోటా నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డికి ప్రధాన అనుచరగణంగా గతంలో పేరు పడ్డారు. వైసీపీ కార్యక్రమాలకు ఆయన దూరమయ్యాక వారిలో చాలా మంది స్తబ్దుగా ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఇటీవల వడ్డిపల్లెలోని వైసీపీ శ్రేణులు కొంతమంది తెరమీదకు వచ్చి సుబ్రహ్మణ్యం రెడ్డితో తమకు సంబంధం లేదని, పార్టీ వెంటే ఉంటామని చెప్పినట్లు చంద్రమౌళి వర్గం ద్వారా ప్రచారమైంది. ఈ ప్రచారాన్ని పూర్వపక్షం చేసేందుకు ఇటు సుబ్రహ్మణ్యంరెడ్డి వర్గం వ్యూహం రచించింది. ఆ వ్యూహం మేరకు మంగళవారం వడ్డిపల్లెకు చెందిన ఆయన పూర్వ అనుచరవర్గంలో చాలామంది సుబ్రహ్మణ్యంరెడ్డి ఇంటికి చేరారు. సమీపంలో రచ్చబండపై వారితో సుబ్రహ్మణ్యంరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డిపల్లె గణేశ్ తోపాటు మరికొందరు చోటామోటా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ తాము ఎప్పటికీ సుబ్రహ్మణ్యంరెడ్డి వర్గమేనని, ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి సభలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. సుబ్రహ్మణ్యంరెడ్డి వడ్డిపల్లె అనుచరులతో నిర్వహించిన సమావేశం కూడా జన్మభూమి సభలాగానే ఉందంటూ కొందరు వ్యాఖ్యానించడం భవిష్యత్తు ఎలా ఉండ బోతుందన్న దానికి ఓ సూచిక మాత్రమేనని విశ్లేకులు వ్యాఖ్యానిస్తున్నారు.

దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలి



కుప్పం, జనవరి 2 : సాంఘిక రుగ్మతలు, దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ లలిత బాలికలకు పిలుపునిచ్చారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బాలికలకు కిశోరి వికాసం అనే అంశంపై మహి ళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ బాలికలకు లైంగిక వేధింపులు, మానసిక, శారీరక దాడులను ఎదుర్కొని నిలబడాల్సిన ఆగత్యాన్ని వివరిం చారు. కార్యక్రమంలో ఎంఈవో మహాబూబ్‌బాషా, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పెంచులయ్య,ఎంఈవో చంద్రశేఖర్, హేమవతిఅమీయాఅక్రం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ధర్నా



కుప్పం, జనవరి 2 : పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీవరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండు చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కుప్పంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పళని, కుప్పం ఇన్ చార్జి శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ, పాపన్న, లక్ష్మీ, మంజూభార్గవి, ప్రవీణ్, వరప్రసాద్, గోపి, శ్రీరాములు, మురుగేష్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



వి.కోట, జనవరి 2 : ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సులోచన అన్నారు. మంగళవారం గోను మాకులపల్లి, కృష్ణాపురంలో గ్రామసభలు నిర్వహించారు. గతంలో ఇచ్చిన అర్జీలకే దిక్కులేదే.. మళ్ళీ ఇప్పుడు ఏముఖం పెట్టుకుని వచ్చారంటూ కృష్ణాపురంలో రాజారత్నం అనే వృద్ధుడు అధికారులను నిలదీశాడు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు, పింఛన్లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగవేణి, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామచంద్రనాయుడు, సర్పంచులు సురేష్, సరస్వతి, ఎంపీటీసీలు అశ్వత్తమ్మ, శంకరమ్మ, ప్రత్యేకాధిరి సుభానీ, ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఏపీఎం చద్రకళ, ఏవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి





సొన్నేగానిపల్లెలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, సబ్ కలెక్టర్ తదితరులు, పింఛన్ రాలేదని మునిరత్నంకు వినతిపత్రం సమర్పిస్తున్న వృద్ధుడు

శాంతిపురం, జనవరి 2 : ప్రజా సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం అని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ గౌనివారితో కలిసి సొన్నేగానిపల్లె, ఎంకేపురం, మఠంల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. వెటర్నరీ, అంగన్ వాడీ, సిరికల్చర్, హార్టికల్చర్, వ్యవసాయ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో సాధికారిక మిత్రలను ఏర్పాటు చేసిందన్నారు. సీడీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామరాజు, రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ ప్రతి కుటుంబం నెలసరి ఆదాయం రూ.10 వేలకు తగ్గకుండా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమన్నారు. సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొన్నేగానిపల్లెలో ఇళ్ల మంజూరుపై కొంత గందరగోళం నెలకొంది. వెంటనే సబ్ కలెక్టర్ సమస్యను పరిష్కరించారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, గంట్లప్ప, సీఎం పీఏ మనోహర్, ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయ రామిరెడ్డి, ఆసుపత్రి ఛైర్మన్ వెంకటాద్రినాయుడు, ఆసుపత్రి వైస్ ఛైర్మన్ ఉయ్యాల జయరాంరెడ్డి, రెస్కో డైరెక్టర్లు ఆర్.జయరాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోవింద రాజులు, రామకృష్ణప్ప, రెస్కో మాజీ వైస్ ఛైర్మన్ చలపతిస్వామి, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ నాగరాజు, నాయకులు ఆర్ఎస్ మణి, సుగుణమ్మ, కేశవులు, నారాయణస్వామి, శివశంకర్‌నాయుడు, మునిరామయ్య, విజయ్‌కుమార్, ఉయ్యాల మునిరెడ్డి, నారాయణప్ప, రామకృష్ణప్ప, అధికారులు ఎస్వో దుర్గాప్రసాద్, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం లావణ్య, ఏపీఓ చెన్నకేశవులు, ఏఓ అప్పోజీ, డాక్టర్లు ప్రసాద్, కృష్ణయ్య, ఎస్‌ఐ వెంకటశివకుమార్, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

గుడుపల్లె, జనవరి 2 : మండలంలోని బెగ్గిలపల్లె, శెట్టిపల్లెల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. పింఛన్లు, డ్రైనేజీ, రెవెన్యూ సమస్యలు, గోవిందపల్లెలో శ్మశాన దారి సమస్యను పరిష్కరించాలని ప్రజలు వినతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మల్లికార్జున్ , ఏఎంసీ ఛైర్మన్ చంద్రశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ చిన్నప్ప, ఎంపీపీ మనిరాజు, జడ్పీటీసీ బేటప్ప, ఎంపీడీవో బాబురావు, తహసీల్దార్ ఆనందకుమార్, ఎస్‌ఐ భాస్కర్, హేమాంబర్‌గౌడ్, సర్పంచ్ సుబ్రమణ్యం, వరదప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం, జనవరి 2: మండల పరిధి పంద్యాల మడుగు, గొరివిమాకులపల్లె గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ మునిరత్నం, జడ్పీటీసీ మునస్వామి, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, తహసీల్దార్ ఖాదర్ షరీఫ్, ఎంపీడీవో శివప్రసాద్, వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, సర్పంచ్ లు హంసమ్మ, మహ్మద్‌రఫి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గంట్లప్పగౌడు, ఎంపీటీసీ శ్రీనివాసులగౌడు, నేతలు చలపతి, సీతాపతి, కృష్ణానాయక్, రవి, నందారెడ్డి, మనోహర్, శ్రీనివాసులరెడ్డి, గంట్లరెడ్డి, ఆంజినేయప్ప తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

శాంతిపురం, జనవరి 2 : మండల ఎమ్మార్సీ భవనంలో మంగళవారం యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో యూటీఎఫ్ నేతలు ఆవిష్కరించారు. అనంతరం పలువురు యూటీఎఫ్ నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి యూటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ధనుంజయ, నాగరాజు, మురళీధర్‌రెడ్డి, రవికుమార్, వెంకటరమణ, రామచంద్రయ్య, లేఖ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

గుడుపల్లె, జనవరి 2: గుడుపల్లె మండలంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ద్రావిడ మొయిన్ గేట్ వద్ద ఎన్ సీసీ అధికారులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికెళ్ళి సమస్యలను గుర్తించి నమోదు చేసుకోవాలన్నారు. అధికారులు అందిస్తున్న సేవలు నమోదు చేసుకోవాలన్నారు.

రంగయ్యపై అక్రమ కేసుకు నిరసన

కుప్పం, జనవరి 2 : వైసీపీ నాయకుడు రంగయ్యపై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు మంగళవారం కుప్పంలో నిరసన ప్రదర్శన జరిపాయి. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ రింగు రోడ్డు నిర్మాణంలో భూములు, గృహాలు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం ఇవ్వమని అడిగినందుకు తనపై పోలీసులు అక్రమంగా కేసు బనాయించారని ఆరోపించారు. వైసీపీ శ్రేణులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయారు.

చంద్రన్నతోనే పేదలకు న్యాయం

కుప్పం రూరల్, జనవరి 2 : చంద్రన్నతోనే పేదలకు న్యాయం చేకూరుతుందని సీఎం పీఏ మనోహర్, రెస్కో ఛైర్మన్ మునిరత్నం అన్నారు. కమతమూరు, చందంలో జన్మభూమి నిర్వహించారు. చందం సభకు సబ్‌కలెక్టర్ వెట్రిశెల్వి హాజరైయ్యారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు.

కోడిపందేలపై దాడులు

శాంతిపురం, జనవరి 2 : మండల పరిధి సంతూర్ సమీపంలోని పాళ్యంగట్టు వద్ద మంగళవారం కోడిపందెలపై రాళ్ళబూదుగూరు ఎస్‌ఐ వెంకటశివకుమార్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడుల్లో 11 మందిని అరెస్టు చేసి రూ. 4,350 స్వాధీనం చేసుకున్నారు. వి.కోట, రామకుప్పం మండలాలకు చెందిన కొంతమంది కోడిపందేలు నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించామన్నారు. కొందరు పరారు కాగా 11 మందిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించాన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సబ్సిడీ రుణాలు త్వరిత గతిన మంజూరు చేయించండి

ఎస్ఎల్‌బీసీ కన్వీనర్‌కు కలెక్టర్ ఫిర్యాదు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2: జన్మభూమి కార్యక్రమం ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీకి ఈనెల 10 లోగా చర్యలు తీసుకోవాల్సి ఉండగా, కొంతమంది బ్యాంకర్లు లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ అనవసరంగా తిప్పించుకుంటున్నారని ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నరసింహారావుకు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఫిర్యాదు చేశారు. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్, రాష్ట్ర ఆర్థిక శాఖప్రత్యేక కార్యదర్శి కేవీబీ సత్యనారాయణరావు అమరావతి నుంచి మంగళవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమం ముగింపురోజైన ఈనెల 11న జిల్లాలో 23 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు బ్యాంకర్ల ద్వారా పంపిణీ చేయాల్సి ఉందన్నారు. అయితే ఇంత వరకు బ్యాంకర్లు 12,500 మందికి రుణాలు మంజూరు చేయగా, ఇంకా 10,833 మందికి రుణాలు మంజూరు కాలేదన్నారు.కొందరు బ్యాంకర్లు రుణాలను మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ ఆరోపించారు. అలసత్వం వహించే బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని కన్వీనర్‌కు కలెక్టర్ సూచించారు. ఈనెల 10లోగా వందశాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్‌డీఎం రామ్మోహనరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



దర్గాను దర్శించుకున్న కోటి

శ్రీకాళహస్తి అర్బన్X , జనవరి 2: సినీ సంగీత దర్శకుడు కోటి శ్రీకాళహస్తి పట్టణం దర్గామిట్టలోని సయ్యద్ హజరత్X జుంలేషా ఫీర్ దర్గాను మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గా హజరత్X లు ఆయనను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో పోలవరాన్ని పూర్తిచేయాలి

మాజీ ఎంపీ తులసీరెడ్డి డిమాండు

తిరుపతి (తిలక్‌రోడ్), జనవరి 2: పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 2018-19 ఆర్థిక సంవత్సరానికంతా పూర్తి చేయాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత తులసీరెడ్డి డిమాండు చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నేతలు వేణుగోపాల్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, సావిత్రమ్మతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మానసపుత్రిక అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తే 13 జిల్లాలకు ముఖ్యంగా రాయలసీమకు నీటికొరత తీరుతుందన్నారు. తొలినుంచీ వ్యవసాయంపై వ్యతిరేకతగల చంద్రబాబు పోలవరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. విభజన చట్టం సెక్షన్ 90 ద్వారా జాతీయ ప్రాజెక్టుగా పోలవరానికి కాంగ్రెస్ పార్టీ చట్టభద్రత కల్పించిందన్నారు. ఈ చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు పూర్తిగా కేంద్రం భరించాలన్నారు. అయితే 2014 ధరల ప్రకారం చంద్రబాబు ఒప్పుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై నిర్మాణ భారం పడుతుందని తులసీరెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. పోలవరం నిర్మాణానికి బీజేపీ, టీడీపీలు రాహు-కేతువుల్లా అడ్డుపడుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకోసం ఈనెల 7, 8, 9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లాలోని ధవళ్లేశ్వరం నుంచి పోలవరం వరకు మహాపాదయాత్ర.. 10న సామూహిక సత్యాగ్రహం నివేదిస్తున్నట్లు తెలిపారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,510
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,816
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.90

మదనపల్లెలో


పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	170.10
గరిష్ఠం	485.00
సగటు	428.30

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	4.00
గరిష్ఠం	6.00

రెండో రకం	
కనిష్ఠం	1.80
గరిష్ఠం	3.60



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	: 353.00
చెన్నై	: 360.00

చిత్తూరు న్యాయవాదులు ఆదర్శం కావాలి

డీజే సీహెచ్‌కే దుర్గారావు



కేక్ కట్ చేస్తున్న డీజే కనక దుర్గారావు

చిత్తూరు లీగల్, జనవరి 2: చిత్తూరు న్యాయవాదులు రాష్ట్రానికి ఆదర్శం కావాలని జిల్లా జడ్జి సీహెచ్‌కే దుర్గారావు కోరారు. న్యాయవాదుల సంఘం భవనంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి డీజే మాట్లాడుతూ తాత్కాలిక కోర్టు భవనాలకు స్థల పరిశీలన జరుగుతూవుందని, ఈ అంశం త్వరలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం వుందన్నారు. న్యాయవాదులకు అప్పుడప్పుడు వర్క్‌షాపు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీయిచ్చారు. న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్‌కు కుర్చీలు, మైక్ సెట్‌ను విరాళంగా ఇచ్చిన న్యాయవాదులు ఎం.చంద్రశేఖర్, సత్యమూర్తిలను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు కపర్థి, నాగశైలజ, కుమారి వాణిశ్రీ, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు, వసంతకుమార్, నాయకులు రమేష్, బాలయ్య, ఉదయశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, హరిప్రసాద్, కిషోర్, దేవరాజులు నాయుడు, శాంతి, ఏపీపీల సంఘం జిల్లా ఇన్‌చార్జి లీలావతితో పాటు పలువురు ఏపీపీలు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రేపు తిరుపతిలో గణిత సదస్సు : డీఈవో

చిత్తూరు, జనవరి 2: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో గణిత సదస్సును గురువారం నిర్వహిస్తున్నట్లు డీఈవో పాండురంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. గణితం- మానవ జీవితం అనే అంశంపై ప్రొఫసర్ పీవీ రంగనాయకులు, వేదగణితంపై డాక్టర్ సులోచన ప్రసంగిస్తారని తెలిపారు. అబాకస్ పరిచయం, అరుణ్‌శివప్రసాద్ గణిత అష్టావధానం, గణితంపై ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు నమోదు చేసుకున్న ఉపాధ్యాయులు, పాఠశాలలు సదస్సుకు హాజరవ్వాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ సమన్వయకర్త నీలకంఠయ్య సెల్ ఫోన్ నెం. 8886026275ను సంప్రదించాలని కోరారు.

హైదరాబాద్‌కు సమ్మేటివ్ పరీక్షల ఓఎంఆర్ షీట్లు



స్ట్రాంగ్ రూమునుంచి ఓఎంఆర్ షీట్ల బండిళ్ళను కిందకు దించుతున్న విద్యాశాఖ సిబ్బంది

చిత్తూరు (విద్య), జనవరి 2 : 8, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన సమ్మేటివ్ పరీక్షల ఓఎంఆర్ షీట్లను మంగళవారం చిత్తూరునుంచి హైదరాబాదుకు తరలించారు.డీఈవో కార్యాలయం పక్కన వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఓఎంఆర్ షీట్లను లారీ ద్వారా హైదరాబాద్‌కు తరలించారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన ఏజెన్సీ ఈ ఓఎంఆర్ షీట్లను కంప్యూటర్ ద్వారా స్కాన్ చేసి ఫలితాలను గుర్తించనున్నారు. అనంతరం ఆ ఫలితాలను సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంల ఇ-మెయిల్ ఖాతాలకు పంపనున్నారు.

నింద్ర పోలీస్‌స్టేషన్X తనిఖీ



నింద్ర పోలీస్‌స్టేషన్X లో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఐజీ ప్రభాకర్‌రావు

నింద్ర, జనవరి 2: నింద్ర పోలీస్ స్టేషన్X ను డీఐజీ ప్రభాకరరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రమాదాల శాతం తగ్గిందని చెప్పారు. ఎస్పీ రాజశేఖర్ బాబు, డీఎస్పీ భవానీశ్రీహర్ష,సీఐ మల్లికార్జునగుప్త, ఎస్ఐ నరేంద్ర పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

16న పార్వేట ఉత్సవం

తిరుమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి పార్వేట ఉత్సవం తిరుమలలో ఈ నెల 16న కనుమ పండుగరోజు వైభవంగా జరగనుంది. అదేరోజు గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు మలప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పురందరదాసు ఆరాధనోత్సవాలు

ప్రముఖ కన్నడ సంగీత పదకవితా పితామహుడైన పురందరదాస ఆరాధన మహోత్సవాన్ని కూడా 16వ తేదీన తిరుమలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనానికి తీసుకెళ్లి ఊంజల్ సేవ నిర్వహిస్తారు. ఇందులో ప్రముఖ కళాకారులు పాల్గొని ఈ పురందరదాస కీర్తనలకు గానం చేస్తారు. కాగా, పార్వేట ఉత్సవం, పురందరదాస ఆరాధనోత్సవాల సందర్భంగా 16వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజలసేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.04 కోట్లు

తిరుమల, జనవరి 2: శ్రీ వేంకటేశ్వర స్వామికి హుండీ ద్వారా రూ.3.04 కోట్ల ఆదాయం లభించింది. సోమవారం వచ్చిన కానుకలను మంగళవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, తిరుమలలోని దాతల విభాగంలో పలువురు దాతలు అన్నప్రసాదానికి రూ.10.62 లక్షలు, ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షలు అందజేశారు.

6న జాబ్ మేళా

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) జనవరి 2: శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఈ నెల 6వ తేదీన జాబ్ మేళా జరగనుంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాలో 'గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్'లో ఉద్యోగ నియామకాలను చేపట్టనున్నారు. 18-28 ఏళ్ల మధ్య వయసు కలిగి టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణులైన వారు దీనికి అర్హులు. మరిన్ని వివరాలకు 96761 65850లో సంప్రదించాలని నిర్వాహకుడు లోకనాథం తెలిపారు.

రుయా సందర్శించిన ఎన్‌ఏబీహెచ్ బృందం

తిరుపతి (వైద్యం), జనవరి 2: నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్ (ఎన్‌ఏబీహెచ్) బృందం మంగళవారం తిరుపతిలోని రుయాస్పత్రిని సందర్శించింది. ఆస్పత్రిలోని సదుపాయాలను, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించింది. కార్యక్రమంలో ఎన్‌ఏబీహెచ్ సభ్యులు డాక్టర్ ముక్తనాగ్‌పాల్, డాక్టర్ ఆంటోనితో పాటు రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, ఆర్ఎంవో డాక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా'డీ'లా..!

▸ కోర్సు ఆరేళ్లు.. మిగిలింది కన్నీళ్లు

▸ ఉపాధికోసం రోడ్డెక్కిన ఫార్మా డాక్టర్లు



లీలామహల్ సర్కిల్‌లో రాస్తారోకో చేస్తున్న ఫార్మాడీ వైద్యులు

తిరుపతి (వైద్యం), జనవరి 2: ఫార్మా డీ (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) ఆరేళ్ల కోర్సు. పేరుకు ముందు డాక్టర్ ఉంటుంది. హుందాగా ఉద్యోగం చేసుకోవచ్చు. ఎంబీబీఎస్‌లో సీటు రాకపోయినా ఫార్మాడీతో 'డాక్టర్' కోరికను నెరవేర్చుకోవచ్చు. ఇది 2014 వరకు ఫార్మాడీ విద్యార్థుల కల. కాలం గడుస్తున్న కొద్దీ వారి కల కల్లగానే మిగిలిపోయింది. ఆస్పత్రుల్లో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం దగ్గర స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే సాధారణ ఫార్మాసిస్టుగానే చూస్తున్నారు. పదివేలు పైన జీతం ఇచ్చేందుకు ఆలోచిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో అసంతృప్తి పెరిగింది. తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి చదివిన చదువు ఎటూకొరగాకుండా పోతోందని ఆవేదన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిరాహారదీక్షతో నిరసన తెలుపుతున్నారు.

'ఫాతిమా' ఘటన మరువక ముందే..

ఫాతిమా కాలేజీకి ఎంసీఐ గుర్తింపు రద్దు చేయడంతో అక్కడ చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో మునిగిపోయింది. ఫాతిమా విద్యార్థులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లింది. అయినా వారి పరిస్థితి అగమ్యగోచరంలా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఫాతిమా విద్యార్థుల పక్షాన నిలిచారు. ఈఘటన మరవకముందే ఫార్మాడీ (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) పట్టభద్రులు ఉద్యోగావకాశాల కోసం రోడ్డు మీదకొచ్చారు. న్యాయం చేయాలని నిరాహార దీక్ష చేపడుతున్నారు. గత వారం రోజులుగా తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు.

ఇలా వినియోగించుకోవచ్చు

▸ ఫార్మాడీ.. విదేశాల్లో మంచి డిమాండున్న కోర్సు. మెడికల్ డాక్టర్ వ్యాధిని నిర్ధారిస్తే.. ఫార్మాడీ డాక్టర్ రోగులకు మందులను సూచిస్తారు. ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో జరుగుతున్న వైద్యవిధానం. ఫార్మాడీ కోర్సును మనదేశంలో కూడా ఏర్పాటుచేయాలని 2008 నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. తొలుత దేశవ్యాప్తంగా 25 కాలేజీల్లో ఫార్మాడీ కోర్సును ప్రవేశపెట్టారు. 2014లో దాదాపు 300 మంది ఫస్ట్‌బ్యాచ్ పట్టభద్రులు డాక్టర్ పట్టాతో బయటకొచ్చారు. ప్రస్తుతం మన రాష్ట్రంలోనే 63, తెలంగాణలో 58 వరకు ఫార్మాడీ కోర్సు ఉంది. ఏపీలో దాదాపు 4720 సీట్లు ఉన్నాయి. ఆరేళ్ల కాలవ్యవధి గల ఈకోర్సులో దాదాపు 10వేలమంది ఉన్నారు.

▸ ఫార్మాడీ పట్టభద్రులను గ్రామీణ ఆస్పత్రుల్లో వైద్యులుగా, డ్రగ్ ఇన్స్పెక్టర్స్, డ్రగ్ డీఅడిక్షన్, పాయిజన్ ఇన్స్పెక్టర్స్, పేషెంట్ కౌన్సిలింగ్ సెంటర్లలో వినియోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మందుల షాపుల్లోనూ ఉపాధి కల్పించవచ్చు. ఫార్మకోవిజిలెన్స్ కౌన్సిలింగ్ సెంటర్లు, క్లినికల్ రీసెర్చ్ అన్ హ్యూమన్స్, ప్రతి 50 పడకల ఆస్పత్రిలో క్లినికల్ ఫార్మాసిస్ట్‌గా నియమించుకోవచ్చు. ఫార్మాడీ బోధన కళాశాలల్లో తప్పనిసరిగా వీరినే నియమించుకోవచ్చు.

క్లినికల్ ఫార్మాసిస్ట్‌గా నియమించొచ్చు



ఎంబీబీఎస్‌కు సమానమైన కోర్సుగా ఫార్మాడీని ప్రారంభంలో కళాశాలలు నమ్మించాయి. ఎంసెట్‌లో ఎంబీబీఎస్ సీటు రాకపోవడంతో ఫార్మాడీలో చేరాం. ఇప్పుడు.. మా సీనియర్లకే ఉద్యోగం లేకుండా ఇబ్బంది పడడంతో మేమూ నిరసన చేపట్టాలని వచ్చాం. మమ్మల్ని క్లినికల్ ఫార్మాసిస్ట్‌గా నియమించుకోవచ్చు. - గీతాంజలి

న్యాయం కోసమే నిరసన



ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేం పోరాటం చేయడంలేదు. న్యాయం జరగడం కోసమే మాకు తెలిసినవిధంగా నిరసన తెలుపుతున్నాం. ప్రభుత్వం మనసుపెడితే మాకు న్యాయం జరుగుతుంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కూడా కలవనున్నాం. - చాణక్య

మాపై ఎందుకీ వివక్ష



ఫార్మాడీ పట్టభద్రులను ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ)లో నమోదు చేసుకుంటున్నారు. ఎంబీబీఎస్ లాగే మేము కూడా ఆరేళ్లపాటు చదువుతున్నాం. డాక్టర్‌గా కూడా గుర్తింపు ఇచ్చారు. మరి ఉద్యోగం ఇచ్చేందుకు ఎందుకు ఆలోచిస్తున్నారు. మాపై ఎందుకీ వివక్ష. - శ్రీలక్ష్మి

పీహెచ్‌సీలో ఇచ్చినా పనిచేస్తాం



గ్రామీణ వైద్యశాలల్లో అవకాశం ఇచ్చినా వైద్య సేవలందిస్తాం. వైద్యవృత్తికి సంబంధించిన అన్ని సబ్జెక్టులు క్షుణ్ణంగా చదువుకున్నాం. విద్యారుణం తీసుకుని రూ.లక్షలు ఫీజు కట్టి చదివాం. మా తల్లిదండ్రులకు ఏమి సమాధానం చెప్పాలో అర్థం కావడంలేదు. కోర్సును ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కూడా ఉంది. - శ్రీహర్ష

వారిది న్యాయమైన పోరాటం



ఫార్మాడీ పట్టభద్రులు చేస్తున్న పోరాటం న్యాయమైనది.వారికి తగు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వైద్య వ్యవస్థలో ఆర్‌ఎంపీల పాత్ర లేదు. వారిపైన ప్రభుత్వం చూపిస్తున్న చొరవ ఫార్మాడీ వాళ్లపైనా ఉండాలి. అమెరికా వంటి దేశాల్లో మెడికల్ డాక్టర్ మందు పేరు రాస్తే, ఎంత మోతాదులో వాడాలో ఫార్మాడీ వాళ్లే చెబుతారు. - డాక్టర్ భాను, జూనియర్ డాక్టర్ల సంఘం నేత

సీఎం దృష్టికి తీసుకెళ్తాం



ఫార్మాడీ పట్టభద్రుల సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాం. ఇప్పటికే మంత్రి కామినేని శ్రీనివాస్‌కు చెప్పాం. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ఫార్మాడీ అభ్యర్థులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరాం. ఫార్మాడీ అభ్యర్థులకు మా మద్దతు ఉంటుంది. - రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ నేత

ఎస్వీసీఈ ప్రిన్సిపాల్‌కు సన్మానం



సన్మానం అందుకుంటున్న ప్రిన్సిపాల్ ఎన్.సుధాకరరెడ్డి

తిరుపతి (ఆటోనగర్), జనవరి 2: ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ-2017) ఉత్తమ అవార్డు పొందిన రేణిగుంట మండలం ఎస్వీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకరరెడ్డిని మంగళవారం సన్మానించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సాంకేతిక విద్యావిభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధ్యాపకులకు, విద్యార్థులకు ఈ సంస్థ ఉత్తమ అవార్డులు అందజేసినట్లు డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి, డాక్టర్ వై.పద్మసాయి వెల్లడించారు. గతనెల 29న టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 12వ ఐఎస్టీఈ వార్షిక సభల్లో అవార్డు అందుకున్నారన్నారు. ఈయన్ను మంగళవారం ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జరిగిన అభినందన సభలో మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, వివిధ విభాగాధిపతులు ఘనంగా సత్కరించారు.

టీటీడీ ఆదేశాలతో విధుల్లోకి తొలగించిన క్షురకులు

రెండ్రోజుల్లో 52 మంది హాజరు

తిరుమల, జనవరి 2: టీటీడీ ఆదేశాలతో తిరుమలలో తొలగింపునకు గురైన 225 మంది కల్యాణకట్ట క్షురకుల్లో సోమ, మంగళవారాల్లో 52 మంది విధులకు హాజరయ్యారు. శ్రీవారి దర్శనార్థం తిరుమల వచ్చే భక్తులు శ్రీవారికి మొక్కుగా తలనీలాలు సమర్పించడం ఆనవాయితీ. సాధారణ రోజుల్లో 15-20వేల మంది, వారాంతపు రోజులు, పర్వదినాల్లో 20 నుంచి 35వేల మంది భక్తులు తలనీలాలు సమర్పిస్తుంటారు. దీనికోసం ప్రధాన కల్యాణకట్టతోపాటు వివిధ ప్రాంతాల్లో ఎనిమిది మినీ కల్యాణకట్టలను టీటీడీ ఏర్పాటు చేసింది. వీటిల్లో సుమారు 1,400 మంది క్షురకులు విధులు నిర్వహిస్తున్నారు.వీరిలో కొందరు తలనీలాలు సమర్పించే భక్తుల నుంచి నగదు డిమాండు చేస్తున్నారన్న ఫిర్యాదులపై మూడు నెలల కిందట టీటీడీ విజిలెన్స్ ప్రత్యేక నిఘా పెట్టింది. వీరిచ్చిన నివేదిక ప్రకారం 130 మందిని విధుల నుంచి తొలగించారు. మూడు నెలలుగా విధులకు హాజరుకాని 95 మంది క్షురకులనూ జనవరి 13 వరకు దూరంగా పెట్టారు. వీరు ఆందోళనకు దిగారు. తమ కుటుంబాలు వీధిన పడతాయని మొరపెట్టుకున్నారు. చివరకు టీటీడీ.. మానవతా దృక్పథంతో తొలగించిన క్షురకులను 2018 జనవరి నుంచి విధులకు తీసుకుంటామని అప్పట్లో ప్రకటించింది. ఆ ప్రకారం.. తొలగించిన 225 మంది క్షురకుల్లో 52 మంది సోమ, మంగళవారాల్లో విధులకు హాజరుకాగా.. మిగిలిన వారు బుధవారం చేరనున్నారు.



నటరాజస్వామికి పూజలు

శాస్త్రోక్తంగా ఆరుద్ర పూజలు

శ్రీకాళహస్తి, జనవరి2: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆరుద్ర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరమశివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్రను పురస్కరించుకుని ఈ పూజలు చేశారు. ఈ సందర్భంగా నటరాజస్వామికి వేడినీళ్లతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భ్రమరాంబ, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఈవో భ్రమరాంబ, భక్తులు



నేంద్రగుంట శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంత్రి అమర్, జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్, నాని

నేంద్రగుంట ఆలయంలో

మంత్రి అమర్ పూజలు

పాకాల, జనవరి 2: మండలంలోని నేంద్రగుంట శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంత్రి అమరనాథరెడ్డి, జడ్పీచైర్ పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్ మంగళవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ నిర్వాహకులు ఓలేటి ధరణీపతి చౌదరి, గోర్జాల జీవరత్నం నాయుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, చంద్రప్రకాష్, తుడా చైర్మన్ నరసింహయాదవ్, టీడీపీ నాయకులు వలపల దశరథనాయుడు, సురేష్ కుమార్, చాముండేశ్వరి, విజయలక్ష్మి, వెంకటేష్‌బాబు, ఎన్.మునీశ్వరరెడ్డి, కె.బాలాజీ, వాణీప్రసాద్, బొల్లినేని విశ్వనాథరావ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి


విశేషాలంకారంలో అమ్మవారు

ఏడు గంగల అమ్మవారికి విశేష పూజలు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 2: పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో కొలువైన ఏడుగంగల అమ్మవారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ పూజారి పరమేశ్వరయ్య మంగళవారం రాహుకాలంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


గ్రామ సభలో మాట్లాడుతున్న గురవారెడ్డి

ఏర్పేడు, జనవరి 2: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లం, పల్లంపేట, చింతలపాళెం, అముడూరు పంచాయతీలలో జన్మభూమి - మన ఊరు కార్యక్రమాన్ని తహసీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప ఆధ్వర్యంలో నిర్వహించవచారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తహసీల్దారు శేషగిరిరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.చింతలపాళెంలో ఎస్టీలకు రేషన్ కార్డులను, ఇంటి స్థలాలను మంజూరు చేయాలని, భర్త చనిపోయిన ఐదుగురికి ప్రభుత్వం బీమా మొత్తాన్ని త్వరగా ఇప్పించాలని ఎంపీటీసీ రమణయ్య యాదవ్ తహసీల్దారును కోరారు.ఆయా గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాలకు దరఖాస్తు చేసుకున్న రైతులకు అధికారులు పాసుపుస్తకాల పత్రాలను అందించారు. అముడూరులో ఇంటిస్థలాలు, రేషన్ కార్డులు, వ్యవసాయ రుణాలను అందించాలని బాధితులు అధికారులను కోరారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.పొన్నారావు, ఎంపీపీ నాగరాణి, ఏవో సుహర్‌లత, విద్యుత్ శాఖ ఏఈ రవీంద్రారెడ్డి, టీడీపీ నాయకులు శివకుమార్, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం,సర్పంచ్ జయకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుక పంపిణీ : జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దారు శేషగిరిరావు అముడూరు, పల్లం, చింతపాళెం గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు దారులకు సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. కాగా, గుడిమల్లంలో పరశురామేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గిరి నాయుడు కూడా చంద్రన సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


బత్తలావల్లం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిత్య

వరదయ్యపాళెం, జనవరి 2: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తలారి ఆదిత్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కారిపాకం, పులివెల్లం, బత్తలావల్లం గ్రామాల్లో జన్మభూమి- మన ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కారిపాకం, పులివెల్లం గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు, పింఛన్ల కోసం అధిక సంఖ్యలో వినతి పత్రాలను అధికారులకు అందించారు. బత్తలావల్లంలో ఇప్పటివరకు చేసుకున్న వినతులను పరిష్కరించ లేదంటూ స్థానికులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పింఛన్లు, ఇళ్లు, రుణమాఫీ వంటి పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కొందరి మాటలు నమ్మి సభలను అడ్డుకోవడం సబబు కాదని హితువు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ జీవమ్మ, టీడీపీ నాయకులు కరుణాకర నాయుడు, చలపతినాయుడు, పవన్‌కుమార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీనివాసులు, శశికుమార్, జగన్నాథం, చిన్నయ్య తదితరులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేస్తాం


కార్యక్రమంలో మాట్లాడుతున్న గురవయ్య నాయుడు

తొట్టంబేడు, జనవరి 2: టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అమలు చేసి ఎన్నికలకు వస్తామని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కాసరం, పిల్లమేడు, చియ్యవరం పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. కాసరంను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, పక్కాగృహాలు, మరుగుదొడ్ల సౌకర్యాలు అందిస్తామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.ఎంపీడీవో భాగ్యలక్ష్మి, తహసీల్దారు యుగంధర్,మండల టీడీపీ అధ్యక్షుడు గాలి మురళినాయుడు, ఎంపీపీ పోలమ్మ,జడ్పీటీసీ అనసూయమ్మ,సర్పంచ్ లు విమలమ్మ, సుబ్బరత్నమ్మ,పెంచులయ్య, ఎంపీటీసీలు సంపూర్ణమ్మ, రామయ్య, ఎస్ఐ సుధాకర్,పలుశాఖల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే ఆదిత్య


పీవీకండ్రిగ గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిత్య

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిత్య తెలిపారు. మండలంలోని పుత్తేరి, పీవికండ్రిగ, ఆలత్తూరు గ్రామాల్లో మంగళవారం ఆయన గ్రామ సభల్లో పాల్గొన్నారు. పుత్తేరిలో ప్రజలు గ్రామంలోని చెరువుకు సంబంధించిన 80 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇంటి స్థలాలు లేని 50 మందికి స్థలాలు ఇవ్వాలని, చెరువులకు తెలుగుగంగ నీరు ఇవ్వాలని కోరారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర మేదర ఫెడరేషన్ ఛైర్మన్ సుందరయ్య, ఎంపీపీ ఇందిర, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, తొట్టంబేడు మార్కెట్ కమిటి అధ్యక్షుడు రామాంజుల నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర నాయుడు, ప్రత్యేక అధికారి విజయకుమార్, ఎంపీడీవో నరసింహమూర్తి, ఇన్ చార్జి తహసీల్దార్ విజయసింహా రెడ్డి, టీడీపీ నాయకులు పురంధర్‌నాయుడు, రమేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు. కాగా, బీఎన్ కండ్రిగలో జడ్పీటీసీ సునీత, ఎంపీటీసీ రేణుకమ్మ చంద్రన్న సంక్రాంతి కానుక సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టీడీపీ మండల నాయుకుడు సుధాకర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 2: సత్యవేడు ఎమ్మెల్యే ఆదిత్యకు ఎస్ఐ రామమోహన్ , మండల టీడీపీ నాయకులు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర నాయుడు, తొట్టంబేడు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పురందర నాయుడు, నాయకులు సుధాకర రెడ్డి, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు వితరణ


బూట్లు పంపిణీ చేస్తున్న దాతలు

తొట్టంబేడు, జనవరి 2:మండలంలోని శాస్త్రీయ గిరిజనకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య ఆధ్వర్యంలో బూట్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకులు మారడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వళ్లెమ్మ, సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, డీటీఎఫ్ నాయకుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు


గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర నాయుడు తదితరులు

తొట్టంబేడు, జనవరి 2: మండలంలోని తంగేళ్లపాళెంలో మంగళవారం స్థానికులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన పంచాయతీల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలకు సంబంధించిన బృందావనం గోడ పత్రికలను ఆవిష్కరించారు.

వరదయ్యపాళెం తహసీల్దారుగా నాగయ్య



వరదయ్యపాళెం, జనవరి 2: వరదయ్యపాళెం తహసీలాదరుగా నాగయ్య మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఆయన గతంలో ఇక్కడే డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యాతలు నిర్వహించి, గంగవరం తహసీల్దారుగా పదోన్నతి పొందారు. అనంతరం కలెక్టరేట్‌లో విధులు నిర్వహించారు. కాగా, ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన వరదయ్యపాళెంకు బదీలీ అయ్యారు. ఆమేరకు బాధ్యతలు చేపట్టారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి


సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌కుమార్

కేవీబీపురం, జనవరి 2: ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జన్మభూమి ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన పీవీకండ్రిగలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జన్మభూమి కార్యక్రమంలో మండలానికి 330 పింఛన్లు,325 కొత్త రేషన్ కార్డులను అందించనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆర్థిక వనరులు చేకూర్చేలా చూడాలని ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో పవనివారికండ్రిగ, బ్రాహ్మణపల్లె, కోవనూరు పంచాయతీల్లో కూడా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దారు ప్రకాష్‌బాబు, ఎంపీడీవో సీతారామయ్య, అధికారులు, టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్, సర్పంచ్ లు సుబ్రహ్మణ్యంరెడ్డి, మునిరత్నం నాయుడు, చెంచయ్య, ఎంపీటీసీలు శేఖర్, రామచంద్రారెడ్డి,ఏఎంసీ చైర్మన్ రామాంజుల నాయుడు, వైస్ ఎంపీపీ కిరణ్ యాదవ్, జడ్పీటీసీ వాణి, టీడీపీ నాయకులు లోకనాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాంబులతో భయపడిపోతున్నాం

త్రివేణి ఎర్త్ మూవర్స్ వారు రాళ్లను పేల్చే బాంబుల పేలుళ్ళతో భయభ్రాంతులకు గురౌతున్నామని బ్రాహ్మణపల్లె వాసులు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను తక్షణం పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

పల్లంలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయండి


సమస్యలు వివరిస్తున్న రామ్మూర్తి

ఏర్పేడు, జనవరి 2: మండలంలోని పల్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కన్వీనర్ రామ్మూర్తి అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన జన్మభూమి కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మికి వినతిప్రతాన్ని అందజేశారు. పల్లం పాఠశాల పరిధిలో మొత్తం 150 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారన్నారు. ఏటా ఇక్కడి విద్యార్థులు శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు రాస్తున్నారు. వీరు పల్లం నుంచి శ్రీకాళహస్తి 25 కి.మీ. వెళ్ళాల్సి వస్తోందన్నారు. దీంతో వారు ఎన్నో అవస్థలతో పరీక్షలు రాయాల్సి వస్తోందని వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం పల్లం పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

పేదల సంతోషం కోసమే చంద్రన్నకానుక



మదనపల్లె క్రైం, జనవరి 2: ప్రతి పేద కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలనే చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు టీడీపీ నాయకులు దొమ్మలపాటి యశ్వీరాజ్ పేర్కొన్నారు. నీరుగట్టువారిపల్లెలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీరామ విద్యాసాగర్, మురళి, స్టోర్ డీలర్ ముంతాజ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్సీ దొరబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దొరబాబు

మదనపల్లె క్రైం/నిమ్మనపల్లె జనవరి 2: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్సీ దొరబాబు పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి రోజు మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ అధ్యక్షతన నాలుగవ వా ర్డులో జన్మభూమి సభలు నిర్వహించారు. 1వ వార్డు చౌడేశ్వరి కల్యాణమండపం ముందు జన్మభూమిసభ నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉండగా గంటన్నర ఆలస్యంగా సభ ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దొరబాబు ఇప్పుడున్న ఒక రేషన్‌కార్డు ఒక పింఛన్ పథకంలా కాకుండా ఒక కుటుంబంలో ఎంతమంది పింఛన్‌కు అర్హులున్నా అంద రికీ పింఛన్ల అందజేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో 1028 మందికి మొదటి విడతలో పక్కాగృహాలు మంజూరు చేశామని, రెండో విడతలో బీకేపల్లెలో 40 ఎకరాల్లో అపార్ట్‌మెంట్ నిర్మాణాల ద్వారా 3700 మందికి గృహాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పా రు. మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి , మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు మంజూరు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. జన్మభూమి గ్రామ సభలో కాంగ్రెస్ నాయకులు సురేంద్రరెడ్డి చేనేత కార్మికులకు అపార్ట్‌మెంట్ తరహా గృహాలు కాకుండా వ్యక్తిగత గృహాలు, షెడ్ మంజూరు చేయాలని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమయంఓ అర్జీలు ఇచ్చేందుకు వేచిఉన్న ప్రజలు ఒక్కసారిగా సభాప్రాంగణం వద్దకు తోసుకురావడంతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో సమావేశం ముగించి కౌన్సిలర్ నీలకంఠ, జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం 2వ వార్డు చీకలిగుట్ట, మధ్యాహ్నం మూడో వార్డు రామారావుకాలనీలో బాపూజీ స్కూల్, నాలుగో వార్డు ఎస్బీఐ కాలనీలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భవానీప్రసాద్, టీడీపీ నాయకులు మల్లికార్జున నాయుడు, శ్రీరామ్ చినబాబు, కౌన్సిలర్లు బండి నాగరాజు, మందపల్లె వెంకటరమణ, రామిశెట్టి ఆంజనేయులు, సాకే లక్ష్మిదేవి, బాబునాయుడు, సుమంత్ కళ్యాణ్, టీడీపీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్X తదితరులు పాల్గొన్నారు. పెంచుపాడు జడ్పీహైస్కూల్‌లో జరిగిన ఐదోవిడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు పెంచుపాడు పంచాయతీలో మొత్తం 49స్వయం సహాయ మహిళా గ్రూపులకు రూ.5.54లక్షలు వడ్డీలేని రుణాల పత్రాలను మహిళలకు అందజేశారు. అదేవిధంగా 111మంది విద్యార్థులకు రూ.1.33లక్షల ఉపకార వేతనాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వై.దొరస్వామినాయుడు, నాయకులు తాళ్ల హిమగిరి, జంగాల శివరామ్, నాగయ్య, నందకుమార్, రాజశేఖర్, గ్రామసర్పంచి దండు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మిదేవి, తహసీల్దార్ రంగస్వామి, ఎంపీడీవో లక్ష్మీపతితో పాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.అలాగే మదనపల్లె మండలం మాలేపాడు ప్రాథమికోన్నత పాఠశాల్లో ఐదోవిడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన రామ్‌దాస్‌చౌదరి, శ్రీరాములు మార్కెట్ యార్డు చైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, బోడిపాటి శ్రీనివాస్, రాటకొండ బాబురెడ్డి , గ్రామసర్పంచి శీలం మల్లప్ప, ఉపసర్పంచి కోలారు నారాయణప్ప, మండల పార్టీ అధ్యక్షుడు వై.దొరస్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు. నిమ్మనపల్లె మండలంలో మంగళవారం సామకోటవారిపల్లె, తవళం గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. సామకోటవారిపల్లెలో జరిగిన గ్రామసభలో తాగునీటి కోసం పదిరోజులుగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. అదే విధంగా సిమెంటు రోడ్లు ఎవరికి వారుగా ఇళ్లముందు వేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం జరిగిన తవళం గ్రామ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజలకు వివరించారు. సర్పంచి రెడ్డెప్ప సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహాభారతంలోని ఒక ఘట్టాన్ని కళాకారులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పారిజాత సర్పంచి రమణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
ఎంఎస్ఆర్	: ప్రాజెక్టు-2
సిద్ధార్థ	: హల్లో
మినీసిద్ధార్థ	: టైగర్ జిందగి హై
శ్రీకృష్ణ	: 2 కంట్రిస్
సాయిచిత్ర	: ఒక్క క్షణం
రవి	: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సునిల్	: జ్యూమాంజీ వెల్‌కమ్ టు జంగిల్

ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా లలితమ్మ

నిమ్మనపల్లె, జనవరి 2: మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా మంగళవారం కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న లలితమ్మ ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆమె చెప్పారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ లోకేశ్వరి రామచంద్రాపురం మండలానికి బదిలీ అయినట్లు ఆమె తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు.

ముక్కంటి ఆలయ దర్శన వేళలు

శ్రీకాళహస్తి : ధనుర్మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రతిరోజు మొదటి కాలాభిషేకం, ద్వితీయ కాలాభిషేకం ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ధనుర్మాసం ముగిసే వరకు సుప్రభాత సేవ రద్దు చేశారు. **ఉదయం** 3-00 గంటలకు : పురవీధులలో జేగంట, 4-00 గంటలకు : మంగళవాయిద్యాలు, 4-15 గంటలకు : తిరుమంజనం, 4-30కు : గోపూజ, సర్వదర్శనం, 5-00కు : ప్రథమ కాలాభిషేకం, 6-00కు : ద్వితీయ కాలాభిషేకం, 7-00కు పరివార ఆలయాల నైవేద్యం, నిత్యోత్సవం, పురవీధులలో గొబ్బి ఉత్సవం, 10-00 గం.లకు : ఉచ్చి కాలాభిషేకం, **సాయంత్రం** 4-30 గం.లకు: ప్రదోష కాలాభిషేకం, **రాత్రి** 8-30 గం.లకు (మంగళ, బుధ, గురువారాలు), రాత్రి 9-00 గంటలకు (శుక్ర, శని, ఆది, సోమవారాలు): పళ్లియర పూజ.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఇన్‌చార్జి చైర్మన్ పార్థసారథి

శ్రీకాళహస్తి, జనవరి 2: ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకే జన్మభూమి - మా ఊరు వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఇన్ ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి అన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో మంగళవారం జన్మభూమి - మా ఊరు వార్డు సభలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ఒక్కో రోజు ఒక్కో అంశంతో పాలకులు, అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. మంగళవారం సంక్షేమం- సంతృప్తి అనే అంశంపై జన్మభూమి నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 1వ వార్డులో టీడీపీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ వార్డులో ఇప్పటి వరకు రూ.70 లక్షలతో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెంబేడు కాలువ ఆధునీకరణకు కసరత్తు చేస్తున్నామని, నిరుపేదలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇళ్లు కేటాయించినట్లు చెప్పారు. అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉగాదికి అందరికీ ఇళ్లు నిర్మాణం కింద 1వ బ్లాక్ పూర్తి చేసి, పంపిణీ చేస్తామని తెలిపారు. వార్డులో పది కొత్త పింఛన్లు మంజూరైనట్లు ప్రకటించారు. ప్రభుత్వ అధికారులు ఆయా శాఖల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదే విధంగా భాస్కరపేట పురపాలక సంఘ పాఠశాలలో 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు, వైసీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడరు జి.బాలకృష్ణయ్య మాట్లాడుతూ జన్మభూమి వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని సభలు ఎందుకని ప్రశ్నించారు. 4వ వార్డుకు సంబంధించి నక్క హరిజనవాడలో జన్మభూమి జరిగింది. 3వ వార్డులోని భాస్కరపేటలో ఛాముండేశ్వరి కల్యాణ మండపంలో జన్మభూమి సభ జరిగింది. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనరు రమేష్‌బాబు, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్, కౌన్సిలర్లు మహాలక్ష్మి, మౌనిక, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ రామచంద్ర, కౌన్సిలర్లు సుప్రజ, విజయకుమార్, గురునాగ రాజు, టీడీపీ నేతలు చక్రాల ఉష, రేణుకమ్మ, రుషేంద్రమణి, ప్రమీలమ్మ, పీఎం చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



1వ వార్డు సభలో మాట్లాడుతున్న పార్థసారథి

జన్మభూమి బహిష్కరణ : పట్టణంలోని 4వ వార్డులో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ మిద్దెల హరి బహిష్కరించారు. సభకు ముందుగానే 4వ వార్డు పరిధిలోని ప్రజలను ఆయన కలిశారు. స్థానికంగా కన్నలి కాలువ సమస్యను పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



కమ్మకొత్తూరు సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో రఫీ

శ్రీకాళహస్తి, జనవరి 2: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని అరవకొత్తూరు, రాచగున్నేరి, కాపుగున్నేరి గ్రామాల్లో, ఎంపీడీవో మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో కమ్మకొత్తూరు, చల్లపాళెం, చెర్లోపల్లె గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు, పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలు, రాయితీలు, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. లబ్ధిదారుల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ చెంగయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు కామేష్ యాదవ్, వైస్ ఎంపీపీ దొరైరాజ్ రెడ్డి, సర్పంచ్ లు బత్తిరెడ్డి, జగన్నాధం నాయుడు, వనజ, రాంబత్తెమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, రాచగున్నేరిలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి స్థానికులు డుమ్మా కొట్టారు. గ్రామం పక్కనే కోళ్లఫారంలోని వ్యవర్థాల వలన గ్రామం మొత్తం ఈగలు మయంగా మారింది. మూడేళ్లగా ఈ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆరోపిస్తున్నారు. దీనికి నిరసనగా జన్మభూమిని బహిష్కరిస్తున్నామన్నారు. తహసీల్దారు స్పందించి సమస్యను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సభ ప్రారంభమైంది.

జన్మభూమిని జయప్రదం చేయండి

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 2: సమస్యల పరిష్కారం కోసం టీడీపీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు యువత విభాగం కృషి చేయాలని పురపాలక సంఘం ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి కోరారు. పట్టణంలోని మంగళవారం తెలుగు యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి యువతకు నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ ప్రసాదనాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ఉద్యోగులకు భద్రత



డైరీలు ఆవిష్కరిస్తున్న పార్థసారథి

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 2: టీడీపీ ప్రభుత్వంతోనే ఉద్యోగులకు భద్రత ఉంటుందని పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి అన్నారు.మంగళవారం ఆయన స్థానిక తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో సంఘం నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పులి రామచంద్ర, టీఎన్ యూస్ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, గాలి సురేష్, వేణుగోపాల్, రాధాకృష్ణ, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 2: అఖిల భారత యువజన సమాఖ్య శ్రీకాళహస్తి ఏరియా నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మణికంఠ, కార్యదర్శిగా మల్లికార్జున్ , ఉపాధ్యక్షులుగా బాలాజీ, వెంకట్, మణి, సహాయ కార్యదర్శులుగా నవీన్ , రమేష్, నితీష్, కోశాధికారిగా వెంకటేష్‌ను ఏకగ్రీవంగ ఎంపిక చేశారు. సీపీఐ నేత గురవయ్య, ఏఐవైఎఫ్ నేత రవి, ఏఐఎస్ఎఫ్ నేత వినోద్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి



సభలో అధికారులను ప్రశ్నిస్తున్న యువకుడు

శ్రీకాళహస్తి, జనవరి 2 : ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నా యువతకు ఉపాధి చూపడంలో విఫలమైందని సన్నీ అనే ఓ యువకుడు అధికారులను నిలదీశాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని 1వ వార్డులో జరిగిన జన్మభూమిలో స్థానిక యువకుడు ఉపాధిపై ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఆ యువకుడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశాడు. అధికారులు స్పందించి సీఎం చంద్రబాబు భావి తరాల కోసమే శ్రమిస్తున్నారని, నిరుద్యోగాన్ని రూపుమాపే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అదే విధంగా ఓ వృద్ధుడు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం పేరుతో తిరుపతికి తరలిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన అధికారులు తీవ్రమైన గాయాలకు, పెద్ద అనారోగ్యానికి మాత్రమే ఇక్కడి నుంచి రెఫర్ చేస్తారని వివరించారు. 2వ వార్డులో వెంకటముని అనే చేనేత కార్మికుడు తమ వార్డులో ఒకే రేషన్ కార్డు ఉన్నా ఒకే కుటుంబానికి మూడు పింఛన్లు ఇస్తున్నారని ఆరోపించాడు. అదే తమ ఇంట్లో ప్రత్యేక ప్రతిభావంతురాలు, చేనేత కార్మికులు ఉన్నా కూడా ఒక కార్డుకు ఒకే పింఛను షరత్తు చూపి ఒకరికే పింఛను ఇవ్వడం బాధాకరమన్నారు. అధికారులు మాట్లాడుతూ ఎక్కడా అవకతవకలు జరగకుండా చూస్తామన్నారు. 4వ వార్డులో కొందరు మహిళలు మాట్లాడుతూ అందరికీ ఇళ్ల పథకం కింద నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లు వద్దని, తమకు స్థలం కేటాయించి నిర్మాణాలకు అనుమతించాలని కోరారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో నిర్మిస్తున్న ఆపార్ట్‌మెంట్‌తో పాటు పరిసరాల్లో అన్ని మౌలిక వసతులు కూడా కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

పేదల సేవే పరమాత్ముడి సేవ



సంక్రాంతి కానుకను అందజేస్తున్న బాలాజీ రెడ్డి

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 2: పేదల సేవే పరమాత్ముని సేవగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీకాళహస్తి పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి అన్నారు. పట్టణంలోని భాస్కరపేటలో మంగళవారం ఆయన సంక్రాంతి చంద్రన్న కానుకలను తెల్ల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈ సరుకులను పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో పులి రామచంద్ర, పోలూరు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 5, 6, 7, 8 వార్డుల్లో టీడీపీ నాయకులు పేట బాలాజీరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.కౌన్సిలర్లు రవి,గౌరి, శాంతి, టీడీపీ నాయకులు కుమార్, గోపి,రాము తదితరులు పాల్గొన్నారు. 14వ వార్డులో శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.కౌన్సిలర్ కంఠా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ఇక 32, 34 వార్డుల్లో టీడీపీ నాయకుడు మల్లికార్జునగౌడ్ సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, ఎంఎస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాళహస్తి అర్బన్ , జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహనతో అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీఏ పురుషుల డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు వేర్వేరుగా జన్మభూమి - మా ఊరుపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు, మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం :జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
బలరాం : ఒక్క క్షణం
శ్రీనివాస : తొలిపరిచయం
విజయలక్ష్మి : గరుడవేగ
ఆర్.ఆర్ :ఎంసీఏ(మిడిల్‌క్లాస్‌అబ్బాయి)
రామచంద్ర : హలో

పీలేరు

పీలేరు - కలికిరి - కలకడ - కేవీపల్లె
పులిచెర్ల - చిన్నగొట్టిగల్లు - ఎర్రావారిపాళెం

రాష్ట్రస్థాయి సావిత్రీబాయి అవార్డుకు శైలజ ఎంపిక



పీలేరు, జనవరి 2: రాష్ట్ర స్థాయి సావిత్రీబాయి అవార్డుకు పీలేరు ఎమ్మార్సీ కార్యాలయ ఐఈఆర్‌టీ ఉపాధ్యాయురాలు శైలజ ఎంపికయ్యారు. భవిత పాఠశాల ద్వారా విశేష సేవలు అందించినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. బుధవారం విశాఖపట్నంలో జరుగు కార్యక్రమంలో శైలజకు అవార్డును అందజేయనున్నారు. శైలజ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఎంఈవో రెడ్డిబాషా, సీఆర్పీలు, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది హర్షం తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు





కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లెలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి - పీలేరు మండలం మేళ్లచెరువులో ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు - చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ శోభామోహన్‌రెడ్డి

కలకడ/పీలేరు టౌన్/కల్లూరు/భాకరాపేట/కలికిరి/ఎర్రావారిపాళెం, జనవరి 2: జన్మభూమి - మాఊరు కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర లిడ్‌క్యాప్ చైర్మన్, పీలేరు నియోజకవర్గ ప్రోటోకాల్ ఇన్‌చార్జి జి.ఎరిక్షన్‌బాబు అన్నారు. మంగళవారం కలకడ మండలం బాలయ్యగారిపల్లె పంచాయతీ ఎర్రయ్యగారిపల్లెలో సర్పంచు రామయ్య అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ జన్మభూమిలో గ్రామాల్లో సమస్యలను గుర్తించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ ఉంటుందన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. గ్రామసభలో 59 గ్రూపులకు రూ.27.09 లక్షల రుణాలు, 138మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, ప్రత్యేకాధికారిణి సుభాషిణి, ఎంపీడీవో ధనలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణనాయుడు, ప్రత్యేక ఆహ్వానితుడు కాంతారావు, బరకం కృపాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ▸▸ పీలేరు మండలం మేళ్లచెరువులో సర్పంచు సునందన అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఉపకార వేతనాలు, రుణాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలుపై కళాబృందం నిర్వాహకుడు ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి గోపిచంద్, ఎంపీటీసీ రెడ్డమ్మ, జడ్పీటీసీ మల్లెల రెడ్డిబాషా, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి, మండల అధ్యక్షుడు కేశవర్ధన్, ఎంపీడీవో వసుంధ, తహసీల్దార్ మునిప్రకాశం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, నాయకులు స్పోర్ట్స్ మల్లి, రమాదేవి, రాజగోపాల నాయుడు, సురేంద్రరెడ్డి, గంగిరెడ్డి, అద్నూజాఫర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ▸▸ పులిచెర్ల మండలం మతుకువారిపల్లె, చల్లావారిపల్లె, బోడ్డిగారిపల్లె పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. బోడ్డిగారిపల్లెలో సర్పంచు వెంకటాద్రినాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పుంగనూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామసభల్లో ఉచిత వైద్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్, తహసీల్దార్ లక్ష్మీనరసయ్య, ఎంపీడీవో సౌభాగ్యం, ఏపీఎం గురునాథరెడ్డి, టీడీపీ నాయకుడు రామనాథంనాయుడు, మండల అధ్యక్షుడు కృష్ణమూర్తినాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు వెంకటరమణ, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణస్వామినాయుడు, ఏవో హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ▸▸ చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండలో సర్పంచు ఈశ్వరమ్మ, చిట్టేచెర్ల సర్పంచు నాగమ్మ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలకు అర్జీలు స్వీకరించారు. ప్రత్యేకాధికారి జ్యోతిరాములు, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో మునిలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ▸▸ ఎర్రావారిపాళెం మండలం నెరబైలులో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేశారు. ప్రత్యేకాధికారి కృష్ణారెడ్డి, ఎంపీడీవో మురళి, తహసీల్దార్ శిరీష, ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ కుమార్‌స్వామి, టీడీపీ నాయకులు వెంకటశివరామిరెడ్డి, మనోహర్, శివకుమార్, విశ్వనాథరెడ్డి, రాజశేఖరనాయుడు తదితరులు పాల్గొన్నారు. ▸▸ కలికిరి మండలం సంగ్రావారిపల్లె, మున్నోళ్లపల్లెలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ నాగభూషణంరెడ్డి, జడ్పీటీసీ మాలతి, సర్పంచులు రసూల్, పద్మావతమ్మ, తహసీల్దార్ నటరాజ, ఎంపీటీసీ అల్లాబక్ష, టీడీపీ మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యాశాఖ పురోగతికి సమష్టిగా కృషిచేద్దాం



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

పీలేరు, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యాశాఖ పురోగతికి అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు సమష్టిగా కృషిచేయాలని ఎంఈవో రెడ్డిబాషా అన్నారు. మంగళవారం పీలేరు ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి రమేష్‌తో కలిసి ఎంఈవో రెడ్డిబాషా ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రాహత్‌బాషా, మహేశ్వరరెడ్డి, జనార్దనరెడ్డి, శెట్టి సుబ్రహ్మణ్యం, జగన్మోహన్‌రెడ్డి, నాగరాజరెడ్డి, బాల వెంకటరమణ, సత్యనారాయణ, అమరనాథరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుధాకరబాబు, జగన్మోహన్, ఇర్ఫాన్, నరసింహులు, మునిరత్నం, సుధాకర్, జాఫర్‌బాషా, వేణుగోపాలరెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు. ▸▸ కలకడ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీయూ క్యాలెండర్లు డైరీలను ఎంఈవో మునీంద్రనాయక్, హెచ్‌ఎం రమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రమణ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఖాజాపీర్, శ్రీనివాసులురెడ్డి, రమణయ్య, శంకర్‌ప్రసాద్, రాఘవులు, రమణ, సురేష్, నూరుల్లా పాల్గొన్నారు.

గ్రామసభలో ముద్రిత అర్జీల పంపిణీ



మతుకువారిపల్లె గ్రామసభలో అర్జీలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కల్లూరు, జనవరి 2: పులిచెర్ల మండలంలో మంగళవారం జరిగిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో బీజేపీ నాయకుల కర్తవ్యం ఆకట్టుకుంది. మతుకువారిపల్లె, చల్లావారిపల్లె, బోడ్డిగారిపల్లెలో జరిగిన గ్రామసభల్లో బీజేపీ నాయకులు మాదాసు బాలసుబ్రహ్మణ్యం, మాదాసు లోకేశ్ ఆధ్వర్యంలో ముద్రించిన అర్జీల ప్రతులను ఉచితంగా పంపిణీ చేశారు. సాధారణంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తెల్లకాగితంపై రాసుకుని రావడం లేదా ఇతరుల వద్ద రాయించి ఇవ్వడం జరిగేది. ఇందుకు భిన్నంగా బీజేపీ నాయకులు ముద్రించిన అర్జీల ప్రతులు అందజేశారు. అందులో ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర సమస్యలను వారే రాసి ప్రజలకు అందజేశారు. ఈ పద్ధతి ఇటు ప్రజలకు సులభం కావడం, అధికారులకు కూడా పరిశీలనకు సులభతరంగా మారింది. బీజేపీ నాయకులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామసభకు వచ్చిన ప్రజలు అభినందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ చల్లా ప్రేమలతమ్మ

రొంపిచెర్ల, జనవరి 2: ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ చల్లా ప్రేమలతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని బండకిందపల్లె పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు వివిధ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషిచేయాలన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రమేష్ బాబు, తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మి, టీడీపీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ, నాయకులు చిన్నరెడ్డప్ప, చంద్రారెడ్డి, మదన్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

కలకడ/భాకరాపేట, జనవరి 2: కలకడలోని చౌకదుకాణాల్లో లబ్ధిదారులకు మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, సర్పంచు రంగిన్ సాహెబ్ పంపిణీ చేశారు. పండుగలను సంతోషంగా జరుపు కునేందుకే ప్రభుత్వం కానుకలను అందజేస్తోందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాంతారావు, జిలానీబాషా, డీలర్లు పాల్గొన్నారు. ▸▸ చిన్నగొట్టిగల్లులో టీడీపీ మండల అధ్యక్షుడు శివకుమార్ సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా వర్గాల వారికి కానుకలను అందిస్తున్నారని అన్నారు. భాకరాపేటలో ఎంపీటీసీ రమణమ్మ, కోటబైలులో సర్పంచు శ్రీనివాసులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.

మాతా శిశుమరణాలను నివారిద్దాం

భాకరాపేట, జనవరి 2: మాతా శిశుమరణాలను నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని భాకరాపేట హెచ్‌ఈ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం భాకరాపేట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు మాతా శిశుమరణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో నెల లోపు గర్భిణులు ఆస్పత్రుల్లో నమోదు చేసుకోవాలని, ఆస్పత్రిలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లక్ష్మీకాంతమ్మ, సూపర్‌వైజర్ రత్నయ్య, ఏఎన్‌ఎం శోభారాణి పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

రొంపిచెర్ల, జనవరి 2: ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు అమరానాయక్, వెంకట్రామయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో చంద్రమోహన్‌రెడ్డి నూతన సంవత్సర ఎస్టీయూ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా సభ్యులు లోకనాథరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీరెడ్డి, రమేష్, రమాపతి, రమణారెడ్డి, సాదిక్, మోహన్, సునీత, సదరుద్దీన్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	ఎసీపీ
ఎస్వీ మహల్	హలో
ఎస్వీ డీలక్స్	2 కంట్రీస్
అజంతా	ఒక్కక్షణం

నగరి

నగరి - నిండ్ర - విజయపురం
సత్యవేడు - నాగలాపురం - పిచ్చాటూరు


నియామకపత్రం అందుకుంటున్న ఇళంగోవన్‌రెడ్డి

నాగలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇళంగోవన్‌రెడ్డి

పిచ్చాటూరు, జనవరి 2: నాగలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పిచ్చాటూరు టీడీపీ మండల అధ్యక్షుడు ఇళంగోవన్‌రెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం సాయంత్రం విజయవాడలో మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్యాముఆనందకుమార్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. మూడున్నర సంవత్సరాలుగా ఏఎంసీ పదవీకోసం పలువురు పోటీ పడగా ఎట్టకేలకు ఇళంగోవన్‌రెడ్డిని వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆదిత్య, మంత్రి అమరనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తలారి మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంక్షేమం కోసమే జన్మభూమి గ్రామసభలు







చెరివి గ్రామసభలో మాట్లాడుతున్న సుందర రామిరెడ్డి - టీపీపాళెం, జగన్నాథపురం, పిచ్చాటూరులో జరిగిన గ్రామసభలు




నిండ్రలో చంద్రన్న కానుక పంపిణీ - నగరిపేట సభలో మాట్లాడుతున్న శాంతి - అయనంబాకంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

నిండ్ర, జనవరి 2: ప్రజా సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ వసంతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని కావనూరు, శ్రీరామపురం పంచాయతీల్లో సర్పంచ్‌లు రామచంద్రయ్య, మునస్వామినాయుడు అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, ఎంపీటీసీ సభ్యులు శ్రీవల్లి, అరుణాచలం, పార్టీ మండల అధ్యక్షుడు దశరథవాసు, సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులు నాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు ధనంజయులు నాయుడు, రవినాయుడు, జగన్, వెంకటేశులు రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు, ఎంపీడీవో మోహన వర్మ, తహసీల్దార్ బాబు, ఏవో యామిని, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభం...

సత్యవేడు, జనవరి 2: జన్మభూమి సభలు మండలంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మల్లవారిపాళెం తూర్పు ఆరూరు, చెరివి గ్రామాల్లో జరిగిన సభల్లో ఇళ్ళ స్థలాలు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలకు సంబంధించి వినతులు ఎక్కువగా వచ్చాయి. జడ్పీ వైస్‌చైర్మన్ సుందరరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో గ్రామసభలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మస్తాన్, సర్పంచ్‌లు భాస్కర్, రామయ్య, సుకన్య గోపి, ఎంపీటీసీ సభ్యురాలు వైజయంతి, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, ప్రత్యేకాధికారి విజయభాస్కర్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అందరి అభివృద్ధే జన్మభూమి లక్ష్యం

పిచ్చాటూరు, జనవరి 2: ప్రజాభివృద్ధే జన్మభూమి సభల లక్ష్యమని పిచ్చాటూరు ఎంపీపీ మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి తెలిపారు. మంగళవారం మండలంలోని హనుమంతాపురం, ఎస్‌ఎస్‌బీ పేట, బంగారా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. హనుమంతాపురంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం, ఎస్‌ఎస్‌బీపేట రహదారిని తారు రోడ్డుగా మార్చాలని వినతి చేశారు. చౌకదుకాణ డీలరుతో ఇబ్బంది పడుతున్న సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పెషల్ ఆఫీసర్ ధనంజయులు, ఎంపీడీవో ఉషాసుందరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు గుర్తించి... పరిష్కరిస్తాం

నాగలాపురం, జనవరి 2: మండల పరిధిలోని టీపీ పాళ్యం, టీపీకోటల్లో గ్రామసభలు జరిగాయి. పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరై వినతులు సమర్పించారు. అర్హులకు పింఛన్ల పంపిణీ చేశారు. తమకు ఇళ్ల మంజూరు కాలేదని టీపీపాళ్యంవాసులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ కల్పన, సర్పంచ్‌లు పళని, సమీముల్లాహ్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఏవో కళావతి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టరూ...

విజయపురం, జనవరి 2: పన్నూరు - పిళాసపాళెం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పన్నూరులో జరిగిన జన్మభూమి సభలో పన్నూరువాసులు మొరపెట్టుకున్నారు. మంగళవారం మండలంలోని జగన్నాథపురంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. లబ్ధిదారులకు సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. జన్నాథపురంలో రెండు చెరువు తూములు లీకేజీగా ఉన్నాయని, వర్షపునీరు వృధాగా పోతున్నదని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. హౌసింగ్ బిల్లుల విషయమై కొంత సమయం వాగ్వివాదం చేటుచేసుకుంది. ఎంపీపీ రాజేశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు వసంత, సింగిల్ విండో అధ్యక్షుడు నారపరాజు, వైస్‌ఎంపీపీ హంస, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, సర్పంచులు జయేంద్రుడు, లక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు దశరథరాజు, నాయకులు మణిరాజు, నాగభూషణంయాదవ్, ఏళుమలై, ప్రత్యేక అధికారి దామోదర్‌నాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దార్ వెంకటరమణ, వైద్యాధికారి వాసంతి, ఏవో పుష్పావతి, పశువైద్యాధికారి జానకి, మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రాజు, ఏఈలు చంద్రబాబు(ట్రాన్స్‌కో), లోకేశ్వర్‌రెడ్డి(ఇరిగేషన్), గణేష్‌రావు (హౌసింగ్), పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు అధికారమివ్వండి...

నగరి, జనవరి 2: నగరి మున్సిపాలిటీ 1వ వార్డు నగరిపేట, 2వ వార్డు కాకవేడులలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా నగరిపేటలో జరిగిన గ్రామసభలో చైర్‌పర్సన్ శాంతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కౌన్సిలర్లకు ఇవ్వాలన్నారు. టీడీపీ నాయకుడు చలపతి మాట్లాడుతూ గత జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చిన అర్జీలను అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. కౌన్సిలర్లు లత, గోవిందరాజులు, దూర్వాసులు నాయుడు, గుణశేఖర్, కమిషనర్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. అయనంబాకం, దామరపాకం గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మీర, జడ్పీటీసీ వెంకటరత్నం, రూరల్ బ్యాంకు చైర్మన్ సురేష్, బాలాజీ, ఎంపీడీవో సుశీలాదేవి, తహసీల్దార్ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

నియామకం

జన్మభూమి కమిటీ సభ్యుల నియామకం




జన్మభూమి కమిటీ సభ్యులు

నగరి, జనవరి 2: నగరి మున్సిపాలిటీ నూతన జన్మభూమి కమిటీని నియమించినట్టు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న కమిటీని రద్దు చేసి ప్రస్తుతం కొత్త కమిటీని నామినేట్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. టీడీపీ నగరి పట్టణ అధ్యక్షుడు బి.డి.భాస్కర్, జి.గుణశేఖర్, ఇ.మునికృష్ణారెడ్డి, 5వ వార్డు టీడీపీ కౌన్సిలర్ ఆర్.లతను జన్మభూమి కమిటీ సభ్యులుగా అధికారికంగా నియమించినట్టు కమిషనర్ తెలిపారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసులు



నాగలాపురం, జనవరి 2: నాగలాపురం తహసీల్దార్‌గా శ్రీనివాసులు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పిచ్చాటూరు తహసీల్దార్ ఇన్‌చార్జిగా వ్యవహరించేవారు. ఈక్రమంలో వరదయ్యపాళెం తహసీల్దార్‌గా ఉన్న శ్రీనివాసులును నాగలాపురంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండలంలోని భూ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

రెండు స్కూలు బస్సుల ఢీ



పిచ్చాటూరు, జనవరి 2: పిచ్చాటూరు బైపాస్ రోడ్డు కూడలి వద్ద మంగళవారం ఉదయం జేబీఆర్ టెక్నో స్కూలుకు చెందిన రెండు బస్సులు ఢీకొన్నాయి. ఒక బస్సుకు ముందు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మరో బస్సుకు డోర్లు దెబ్బతిన్నాయి. రెండు బస్సుల్లోనూ విద్యార్థులుండగా ఒకరిద్దరు స్వల్పంగా గాయపడ్డారు. సరైన బ్రేకులు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

వైభవంగా ఆరుద్ర పూజలు


తిరువీధి ఉత్సవంలో మహాశివుడు

నాగలాపురం, జనవరి 2: మండల పరిధిలోని సురుటుపల్లి పళ్లికొండేశ్వరాలయంలో మంగళవారం పరమేశ్వరుడి జన్మనక్షత్ర ఆరుద్ర సందర్భంగా అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చకులు కార్తికేయన్ గురుక్కల్ ఆలయంలోని పరివార దేవతలకు అభిషేకాలు చేసి విశేష పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రదోష మండపంలో నటరాజస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఆలయ ప్రధాన గోపురం ఆశీనులను చేసి మహాదీపారాధనలు చేపట్టారు. తదనంతరం స్వామి, అమ్మ వార్లకు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా తిరువీధి ఉత్సవం నిర్వహించారు. స్థానికులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరునీలకంఠన్, బోర్డు సభ్యుడు ఆటో బాలాజీ, ఆలయ సిబ్బంది శరవణ, పరంధామరెడ్డి పర్యవేక్షించారు.

నగరి, జనవరి 2: నగరిలోని శ్రీ కామాక్షాంబ సమేత కరకంఠేశ్వర ఆలయంలో మంగళవారం ఆరుద్ర అభిషేకం ఘనంగా జరిగింది. ఆలయంలోని శివగామి సుందరి నటరాజస్వాముల వారికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, గుణశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.


నగరి పట్టణంలో శివుడి ఊరేగింపు

సబ్‌స్టేషన్లలో ఖాళీలను భర్తీ చేయాలి

సీపీఐ డిమాండు

నగరి, జనవరి 2: నగరి నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌ల్లో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వీధిన పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌ల్లో సకాలంలో ఆపరేటర్లను నియమించడం లేదని ఇందులో రాజకీయ జోక్యం ఎక్కువైందని ఆయన ఆరోపించారు. అనంతరం ఏడీ శంకర్‌కు ఆపరేటర్లను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

పుంగనూరు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చౌడేపల్లె, జనవరి 2: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తహసీల్దారు భాగ్యలత పేర్కొన్నారు. మంగళవారం కిచెన్‌గార్డెన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏ.కొత్తకోట పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కూరగాయల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పెరటితోటల్లో పెంచే కూరగాయలు అంగన్‌వాడీల్లోని పిల్లలకు, గర్భవతులకు, కిశోరబాలికలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో శంకరయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే గ్రామీణాభివృద్ధి



మాట్లాడుతున్న బోడిపాటి శ్రీనివాస్

రామసముద్రం, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని మదనపల్లె నియోజకవర్గ టీడీపీ నాయకుడు బోడిపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలోని 12వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించగా జిల్లాలో 2400 కిలోమీటర్ల రోడ్లను నిర్మించినట్లు వివరించారు. మదనపల్లె నియోజకవర్గ పరిధిలో 534 కిలోమీటర్ల రోడ్లు ఉండగా 150 కి.మీలను పంచాయతీరాజ్ నుంచి ఆర్‌అండ్‌బీకి మార్పు చేసి అందులో 80 కి.మీల రోడ్లు వేయించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు కృష్ణంరాజుయాదవ్, నాయకులు బొమ్మనచెరువు శ్రీరాములు, రామ్‌దాస్‌చౌదరి, పూలకుంట్లపల్లె శ్రీనివాసులు, అమరప్ప, మునస్వామిరెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

మంత్రి అమరనాథరెడ్డి



చిన్నఉప్పరపల్లెలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథరెడ్డి

సోమల, జనవరి 2: నవ్యాంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని పరిశ్రమలశాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి అన్నారు. మంగళవారం సోమల మండలం చిన్నఉప్పరపల్లెలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు దీటుగా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రూ.200 రూపాయల పింఛన్‌ను రూ.1000కి పెంచి 45 లక్షల పింఛన్లను ప్రతి నెలా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రైతులకు రూ.24 వేల కోట్లు రుణాలు మాఫీ చేసి 7 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. నిరుద్యోగభృతి మంజూరు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అనంతరం వెలుగు మహిళలకు మంజూరైన ట్రాక్టర్లు, రైతులకు బిందు సేద్య పరికరాలను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సదుం బీసీ గురుకుల పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి తిలకించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్ చార్జి వెంకటరమణరాజు, సమన్వయకర్త శ్రీనాథరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌నాయుడు, ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ విమల, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ లక్ష్మీప్రసూన, ప్రజాప్రతినిధులు యదుశేఖర్‌నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, ఉమాపతి, సాంబమూర్తి, ఎం.రాంకుమార్‌రెడ్డి, సురేశ్, సాంబయ్య, ఎంపీటీసీలు రమేశ్, వల్లిసాహెబ్, సర్పంచ్‌లు హరిప్రసాద్, శ్రీనివాసులనాయుడు, మునిచంద్ర, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి- మాఊరు'







పుంగనూరు జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణరాజు - చంద్రమాకులపల్లెలో ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందజేస్తున్న శ్రీనాథరెడ్డి - రామసముద్రం మండలం నారిగానిపల్లెలో రుణమాఫీ పత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పుంగనూరు/రామసముద్రం/చౌడేపల్లె/సదుం, జనవరి 2: ప్రజాసమస్యలు పరిష్కరించడానికే సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి ఎం.వెంకటరమణరాజు పేర్కొన్నారు. మంగళవారం పుంగనూరులోని మేలుపట్ల, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చే ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ వర్మ మాట్లాడుతూ ఈనెల 11తేదీ వరకు జరిగే జన్మభూమి వార్డు సభల్లో ప్రజలనుంచి వినతి పత్రాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రకాశ్, టీడీపీ నాయకులు ఖలీల్, సుబ్బరాయప్ప, రామకృష్ణమరాజు, మధుసూదన్ రాయల్, శంకర్‌శర్మ, దినేశ్, రమేశ్, నవీన్ కుమార్, చంద్ర, ప్రసాద్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చంద్రమాకులపల్లె, బోడేవారిపల్లె గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎన్.శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, తహసీల్దార్ మాధవరాజు, ఎంఈవో లీలారాణి, ఏపీవో శ్రీనివాసులు, టీడీపీ నాయకులు నటరాజ, ప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ▶▶ రామసముద్రం మండలం నారిగానిపల్లె, పెద్దకురప్పల్లెల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం రైతు రుణమాఫీ పత్రాలు, మహిళా గ్రూపు సభ్యులకు రుణాల చెక్కులు, పింఛన్లు, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు లబ్ధిదారులకు అందజేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శించి గర్భిణులకు సీమంతాలు చేశారు. సమావేశాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు, సర్పంచులు లక్ష్మీదేవమ్మ, రెడ్డిశేఖర్, ఎంపీటీసీ రెడ్డెప్పనాయుడు, ప్రత్యేకాధికారులు దేవకుమార్, వెంకటరమణ, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, తహసీల్దారు రామచంద్రయ్య, ఏవో సంధ్య, డాక్టర్లు వెంకటరెడ్డి, గ్రీష్మబిందు, టీడీపీ నాయకులు బోడిపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, గౌతమ్‌రెడ్డి, రామ్‌దాస్‌చౌదరి, మాజీ ఎంపీపీ సి.నారాయణరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు కృష్ణంరాజుయాదవ్, పూలకుంట్లపల్లె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ▶▶ చౌడేపల్లె మండలం ఏ.కొత్తకోట, దుర్గసముద్రం పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో ప్రత్యేకాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దుర్గసముద్రం గ్రామస్థులు గ్యాస్ సిలిండర్‌పై రూ.100 అదికంగా డీలర్ వసూళ్లు చేస్తున్నారని తహసీల్దార్ భాగ్యలతకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పింఛన్లు, గృహ, భూసమస్యలు, రేషన్‌కార్డులు, విద్యుత్, వ్యవసాయం తదితర సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, సర్పంచ్‌లు మయూరి, మోబినా, టీడీపీ మండలాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, ఏవో మోహన్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ▶▶ సదుం మండలం తిమ్మానాయునిపల్లె, అమ్మగారిపల్లెల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో డీపీవో ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చడం కోసమే సాధికారమిత్రల నియామకం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకపదార్థాల ప్రదర్శన, ప్రీ స్కూల్ చిన్నారుల ఆంగ్ల, తెలుగు రైమింగ్స్ సబికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్ హనుమానాయక్, ఎంపీడీవో దేవేంద్రబాబు, ఎంఈవో శ్రీరాములు, వసతిగృహ సంక్షేమాధికారి విజయభాస్కర్‌రెడ్డి, ఏపీఎం సురేశ్‌రెడ్డి, వైద్యాధికారి శంకర్, ఏఎస్ఐ గోపాల్‌నాయక్ ఐసీడీఎస్, హెల్త్ సూపర్‌వైజర్లు నాగరత్న, నీలకంఠ, టీడీపీ నాయకులు కుమార్, ఉమాపతి, శంకర్, మురళి, శ్రీనివాసులురెడ్డి, చంద్రయ్య, రమణ, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

తృటిలో తప్పిన ప్రమాదం

పుంగనూరు రూరల్, జనవరి 2: పుంగనూరు - కుమ్మరగుంట మార్గంలో నడిచే ఓ ప్రైవేటు బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. మంగళవారం సాయంత్రం కుమ్మరగుంట మార్గంలో ప్రైవేటుబస్సు ప్రయాణికులను తరలిస్తుండగా పట్టణంలోని కల్యాణ వెంకటరమణస్వామి ఆలయ సమీపంలోని మిట్టలో బస్సుకు బ్రేకులు పనిచేయలేదు. దీంతో బస్సు ఆగి అదుపుతప్పి ఒక్కసారిగా వెనుకకు వెళ్లడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రోడ్డు చివరిన ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలకు ఢీకొట్టి నిలిచిపోయింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

నేడు క్రికెట్ టోర్నీ ఫైనల్

రామసముద్రం, జనవరి 2: మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ మనేవారిపల్లెలో రెండు రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో మనేవారిపల్లె, నారేవారిపల్లె జట్లు ఫైనల్‌కు చేరుకున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. 15 జట్లు పోటీల్లో పాల్గొనగా సెమీ ఫైనల్లో పెంచుపాడు, నారేవారిపల్లె(ఏ) జట్లు తలపడగా నారేవారిపల్లె(ఏ)జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అలాగే మనేవారిపల్లె, నారేవారిపల్లె(బి) జట్లు తలపడగా మనేవారిపల్లె జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ పోటీలు బుధవారం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రామసముద్రం/పుంగనూరు రూరల్, జనవరి 2: రాష్ట్ర ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని చెంబకూరు సర్పంచ్ తిప్పన్న అన్నారు. మంగళవారం స్థానిక చౌకదుకాణంలో సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి కుటుంబానికి ఉచితంగా ఆరు వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణ, షాదుల్లా, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ● పుంగనూరు మండలం మంగళం పంచాయతీలో టీడీపీ నాయకులు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు సంతోషంగా పండుగ చేసుకోవడానికి హిందూ, క్రైస్తవులు, ముస్లింలకు చంద్రన్న కానుల పేరుతో సరుకులు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లత, నాయకులు ఆనంద, రమణ, వెంకటరమణ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో పుంగనూరు విద్యార్థుల ప్రతిభ



కరాటేలో ప్రతిభ కనబరిచిన పుంగనూరు విద్యార్థులు

పుంగనూరు రూరల్, జనవరి 2: ముంబాయిలో డిసెంబర్ 30, 31 తేదీల్లో జరిగిన కరాటే పోటీల్లో పుంగనూరు విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు ఏపీ కరాటే అసోషియేషన్ అధ్యక్షుడు టి.రామచంద్ర తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కరాటే దూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 29వ జాతీయ క్రీడలకు పుంగనూరులో వివిధ పాఠశాలల్లో చదివే 5మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కటా, కుమితే విభాగంలో పోటీ పడగా అనిల్ గోల్డ్‌మెడల్, బ్రాంజ్‌మెడల్ సాధించగా, తేజస్‌కుమార్ సిల్వర్‌మెడల్‌ను, అభిషేక్ గోల్డ్‌మెడల్‌ను, రెడ్డిదీక్షిత్ బ్రాంజ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తల్లిదండ్రులు, మాస్టర్ సదాశివ అభినందించారు.

సినిమా గ్రాఫ్

వెంకటేశ్వర	2 కంట్రీస్
తాజ్‌మహల్	ఎంసీఏ
గోకుల్	హలో
ఎంఎస్ఆర్	ఒక్కక్షణం

ఉత్సవాల బందోబస్తుపై సమీక్ష

శ్రీరంగరాజపురం, జనవరి 2: మండలంలో ఆరిమాకులపల్లెలో ఉన్న ఆరిమానుగంగమ్మ ఆలయ సంక్రాంతి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ చల్లనిదొర, ఎస్ఐ వాసంతి తెలిపారు. మంగళవారం సీఐ, ఎస్ఐలు ఆరిమానుగంగమ్మను దర్శించుకుని అనంతరం త్వరలో జరగనున్న ఉత్సవాలు సందర్భంగా కావలసిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించారు.



పార్కింగ్ ఏరియా పరిశీలన

సంక్షిప్తంగా...

జన్మభూమి-మా ఊరు విజయవంతం చేయండి

జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి



మాట్లాడుతున్న గీర్వాణి

వెదురుకుప్పం, జనవరి 2: ఐదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని జడ్పీ చైర్‌ ఎర్సన్ గీర్వాణి కోరారు. మంగళవారం చిత్తూరు నగరంలోని జడ్పీ కార్యాలయంలో గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో ఆమె సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామసభల విజయవంతానికి ప్రతి ఒకరు కృషి చేయాలన్నారు. సమావేశంలో వెదురుకుప్పం, కార్వేటినగరం, పాలసముద్రం, ఎస్‌ఆర్‌పురం, గంగాధర నెల్లూరు, పెనుమూరు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి



మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

వెదురుకుప్పం, జనవరి 2: వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వెదురుకుప్పం ఎస్ఐ రామకృష్ణ చెప్పారు. మంగళవారం పాత గుంటలో జరిగిన గ్రామసభలో ఎస్ఐ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలను నడపకూడదన్నారు. కార్లలో ప్రయాణించేవారు సీటుబెల్ట్ పెట్టుకోవాలన్నారు.

గర్భిణులకు సీమంతం



కార్వేటినగరం, జనవరి 2: కార్వేటినగరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు మంగళవారం జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పౌష్టికాహారం ప్రాధాన్యతను వారికి వివరించారు. ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఏపీఎం గిరిజ, లావణ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం: ముద్దుకృష్ణమ









పిళ్లారిపట్టులో చంద్రన్న కానుక పంపిణీ - గోపాలకృష్ణాపురంలో మంజూరు పత్రాల పంపిణీ - కేఎంఅగ్రహారంలో జన్మభూమి ప్రతిజ్ఞ - అధికారులు హాజరు కాని పాతగుంట గ్రామసభ

పుత్తూరు, జనవరి 2: సమస్యలను పరిష్కరించడం కోసమే ఏటా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ చెప్పారు. మంగళవారం పుత్తూరు మండలం నేసనూరు, మున్సిపాలిటీ 2వ వార్డు పిళ్లారిపట్టుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సంక్రాంతి కానుకలు, పింఛన్లు, కొత్త రేషనX కార్డులు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అందజేయడం కోసం అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకు తీసుకొస్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఛైర్మనX యుగంధర్, వైస్‌ఛైర్మనX రత్నంభాస్కర్, ఎంపీపీ మాధవయ్య, కమిషనర్ శ్రీహరి బాబు, ఎంపీడీవో నిర్మలాదేవి, వివిధశాఖల అధికారులు, పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు కరుణ, గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టు శివ, సదాశివరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేఎంఅగ్రహారంలో రసాభాసగా...

ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామసభ పుత్తూరులో రసాభాసగా సాగింది. మున్సిపాలిటీ 2వ వార్డు కేఎం అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ ఛైర్మనX యుగంధర్ అధ్యక్షతన ప్రారంభమైన సభలో కమిషనర్ శ్రీహరిబాబు సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా తనకు మాట్లాడే అవకాశం కల్పించాలంటూ 2 వార్డు వైసీపీ కౌన్సిలర్ మునిబాయ్ భర్త శ్రీనివాసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్, టీడీపీ అధ్యక్షుడు, కార్యదర్శుల మధ్య తోపులాటకు దారి తీసింది. పోలీసులు సర్దిచెప్పారు. అనంతరం శ్రీనివాసులుకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి విస్తరణలో 2వ వార్డు ప్రజలు ఇళ్లు కోల్పోయారని వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మనX రత్నంభాస్కర్, జేబీ కమిటీ సభ్యుడు బాలిరెడ్డి, కౌన్సిలర్లు గోపి ఆచారి, కోఆప్షనX సభ్యుడు హరి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గణేష్, కార్యదర్శి షణ్ముగరెడ్డి, మున్సిపల్ డీఈ మహ్మద్‌రఫీ, విజయకుమార్, వైద్యాధికారి రవిరాజు, షీటీం ఏఎస్ఐ గిరిజ, టీడీపీ నేతలు బాలసుబ్రహ్మణ్యంరాజు, ఏళుమలైరెడ్డి పాల్గొన్నారు.

▸▸ పుత్తూరురూరల్, జనవరి 2: పుత్తూరు మండలం గోపాలకృష్ణాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మాధవయ్య హాజరయ్యారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులే గ్రామాలకు వస్తున్నారని ఎంపీపీ చెప్పారు. అర్హులకి సంక్షేమ పథకాలను అందజేశారు. సమస్యలను తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచX , జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్లు, ఎన్టీఆర్ గృహాల కోసం నిలదీత

శ్రీరంగరాజపురం, జనవరి 2: తమకు అర్హత ఉన్నా పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు కావడం లేదని ఎస్ఆర్ పురం మండల ముద్దికుప్పం పంచాయతీవాసులు జన్మభూమి గ్రామసభలో నిలదీశారు. తనకు షెడ్యూలు ఎందుకు తెలప లేదంటూ జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్ ఎంపీడీవోపై మండిపడ్డారు. జన్మభూమి ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ జేడీ వెంకట్రావు తదితరులు సర్దిచెప్పడంతో ఆయన సమావేశంలో పాల్గొన్నారు. సర్పంచX లు సిద్దయ్య, గజేంద్ర ఆచార, శేఖర్‌వర్మ, డీఈ వెంకటేశ్వరులు, తహసీల్దార్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీడీవో ఉమావాణి, ఎంఈవో అరుణాచలంరెడ్డి, టీడీపీ నాయకులు రుద్రప్పనాయుడు, సురేష్‌వర్మ, చంద్రారెడ్డి, జయశంకర్‌నాయుడు, రాజశేఖరనాయుడు తదితరులు పాల్గొన్నారు. క్షీరసముద్రం, జీఎంఆర్ పురం పంచాయతీల్లో కూడా సభలు జరిగాయి.

వినతులను అప్‌లోడ్ చేయండి

వడమాలపేట, జనవరి 2: వడమాలపేట మండలంలోని టీసీఅగ్రహారంలో జరిగిన గ్రామసభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతిపత్రాలను ఎప్పటికప్పుడు ఆనX లైనX లో పొందుపరచాలని అధికారులను కోరారు. ఎంపీపీ మురళి, జడ్పీటీసీ సభ్యుడు సురేష్, ఎంపీటీసీ సభ్యుడు దాము యాదవ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ధనంజయలునాయుడు, సర్పంచX లు హరి, శశికళ, నోడల్ అధికారి ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీలక్ష్మి, తహసీల్దార్ గుర్రప్ప, ఏవో శోభారాణి, టీడీపీ నాయకులు రవిరెడ్డి, మునికృష్ణ, నాగభూషణంరాజు, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటలు ఆలస్యంగా...

వెదురుకుప్పం, జనవరి 2: వెదురుకుప్పం మండలం పాతగుంటలో జన్మభూమి సభ దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. పాతగుంటలో మంగళవారం ఉదయం పదిగంటలకు తహసీల్దార్ బృందం ఆధ్వర్యంలో గ్రామసభ జరగాలి. తహసీల్దార్ భారతి 11.50కి పాతగుంటకు చేరుకున్న తరువాత సర్పంచ్ పచ్చమ్మ అధ్యక్షత సభను మొదలు పెట్టారు. పాతగుంట సభలో వినతుల సమర్పణ సందర్భంగా రభస చోటు చేసుకోవడంతో ఓ వృద్ధురాలిని ఆర్ఐ గోపి తోసినంత పని చేశారు. గంటావారిపల్లెలో ఎంపీడీవో బృందం నిర్ణీత సమయానికే సర్పంచ్ కమలమ్మ అధ్యక్షతన సభ మొదలైంది. ప్రత్యేక అధికారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నల్లవెంగనపల్లెలో తహసీల్దార్ టీంతో సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది.

శ్మశానానికి స్థలం చూపరూ...

నారాయణవనం, జనవరి 2: నారాయణవనం మండలంలోని పాలమంగళంలో ఉదయం, ఉత్తరపు కండ్రిగ లో సాయంత్రం గ్రామసభలు జరిగాయి. పాలమంగళంలో జరిగిన సభలో దక్షిణపుకండ్రిగ సర్పంచX బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామానికి శ్మశానానికి స్థలం చూపించాలని కోరారు. అర్హులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని కోరారు. 2014లో తుఫానులో ఇళ్లు కోల్పోయిన వారికి గృహాలు మంజూరు చేయకుండా మరమ్మతులకు రూ.10 వేలు ఇస్తే ఎలాగని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఉత్తరపుకండ్రిగ సర్పంచX రేఖ, జడ్పీటీసీసభ్యుడు ధర్మయ్య, జేబీకమిటీ సభ్యులు గిరిబాబు, నరేష్,డ్వామాపీడీ కూర్మనాథ్,ప్రత్యేకఅధికారి చం ద్రశేఖర్, ఎంపీడీవో గంగాభవాని, తహసీల్దార్ ఇంద్రసేన, పాల్గొన్నారు.

వినతులివ్వండి... పరిష్కరిస్తాం

కార్వేటినగరం, జనవరి 2: సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ జనార్దన రాజు చెప్పారు. సురేంద్రనగరం, డీఎంపురంలో సర్పంచ్‌లు చంద్రశేఖర్‌యాదవ్, పద్మావతి అధ్యక్షత గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వినతులు ఇస్తే.. పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హసింగ్ పీడీ ధనంజయుడు మాట్లాడుతూ.. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించిన వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్, ఎస్ఐ శ్రీనివాసరావు, వైద్యాధికారి చక్రపాణి, తహసీల్దార్ జరీనా, ఏవో నాగరిక, ఆత్మ ఛైర్మన్ నాగేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.









ముద్దికుప్పంలో మాజీ సర్పంచX వాగ్వాదం - టీసీ అగ్రహారంలో మాట్లాడుతున్న ముద్దుకృష్ణమ - పాలమంగళం దక్షిణపు కండ్రిగ, సురేంద్రనగరంలో జరిగిన గ్రామసభలు



సమావేశంలో మాట్లాడుతున్న రోజా

ప్రజాప్రతినిధులను అవమానిస్తారా: రోజా

పుత్తూరురూరల్, జనవరి 2: సమస్యలను ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధులనే అవమానపరుస్తున్నారని ఎమ్మెల్యే రోజా ధ్వజమెత్తారు. మంగళవారం పుత్తూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ 2వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సమస్యలపై కమిషనర్‌ను ప్రశ్నించిన వైసీపీ వార్డు ఛైర్మనX పై బెదిరింపులకు దిగడం, పోలీసులను తప్పుదోవ పట్టించడం టీడీపీ అరాచకానికి పరాకాష్ట అన్నారు. నాలుగు విడతల్లో ఇచ్చిన అర్జీలను బుట్టదాఖలు చేశారని విమర్శించారు. సీఎం చంద్రబాబు తనకు ఓటు వేయని ప్రజలు సిగ్గుపడాలని అనడం బాధాకరమని, సిగ్గు పడాల్సింది ప్రజలు కాదని ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికినందుకు, వైసీపీ సభ్యులను అడ్డదారిలో కొని వారిలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చినందుకని చెప్పారు. సమావేశంలో ఏళుమలై, చక్రపాణిరెడ్డి, రవిశేఖర్‌రాజు, డీసీసీబీ డైరెక్టర్ దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాగైడ్

పుత్తూరు

శాంతి:	ఎంసీఏ
విష్ణుమహల్:	హలో
శ్రీనివాస:	2 కంట్రీస్

మదనపల్లె



గట్టు జడ్పీహైస్కూల్ హెచ్‌ఎంకు పూలే అవార్డు

బి.కొత్తకోట, జనవరి 2: మండలంలోని గట్టు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి సావిత్రీ బాయిపూలే అవార్డుకు ఎంపికైనట్లు ఎంఈవో రెడ్డిశేఖర్ మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాల్లో బుధవారం విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు తీసుకోనున్నారని ఆయన తెలిపారు.

అభివృద్ధికి ప్రతిపక్షనేతలు సహకరించాలి

» జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే శంకర్ » అర్హులందరికీ సంక్షేమ పథకాలు: నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి



ములకలచెరువు మండలం కాలువపల్లెలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గుర్రంకొండ మండలంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న కిశోర్‌కుమార్‌రెడ్డి



కోసువారిపల్లెలో డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

తంబళ్లపల్లె/కురబలకోట/గుర్రంకొండ/ములకలచెరువు/వాల్మీకిపురం జనవరి 2: రాజకీయాలతో పని లేకుండా ప్రతి ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని.. అభివృద్ధికి ప్రతిపక్షం సహకరించాలి తప్ప అడ్డుకోవడం తగదని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. మంగళవారం కోసువారిపల్లెలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి గురించి ఆయన ఏకరువు పెట్టారు. గత 40ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను నాలుగేళ్లలో చేశాం కనుకే కరపత్రాలు ప్రచురించి అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. వెలుగు మహిళలకు రూ.48లక్షలు చెక్కులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు టీడీపీ మండలాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ రామకృష్ణ, ఏవో లీలాకుమారి, సీడీపీవో సుజాత, గ్రామకమిటీ అధ్యక్షులు రవిచంద్ర, పీజే శివారెడ్డి, నాయకులు సురేంద్రయాదవ్, సోమశేఖర్, మదనమోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, శివరామ్, మోహన్‌రెడ్డి, పోర్డు నరసింహులు, కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న సర్పంచ్

» బాలిరెడ్డిగారిపల్లె జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధిని కార్యదర్శి అడ్డుకుంటున్నారని సర్పంచి సుజాత ఆగ్రహం వ్యక్తంచేశారు. సీసీ రోడ్లకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.47లక్షలు రోడ్డు పనులు చేయకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీవో రామకృష్ణ, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసులు, నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, శివారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

» కురబలకోట మండలం తెట్టులో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు తమసమస్యలపై ఫిర్యాదు చేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, జడ్పీటీసీ ధనలక్ష్మి, మండల ప్రత్యేకాహ్వానితుడు కామకోటి ప్రసాదరావు, టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్రయాదవ్, వైస్‌ఎంపీపీ రజియాసుల్తాన, రైతు కమిటీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నార్లపల్లె చంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

» గుర్రంకొండ మండలంలోని తరిగొండ, రామాపురం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీలేరు టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తరిగొండ గ్రామసభలో ముస్లింలు తమకు రేషన్‌కార్డులు మంజూరు కాలేదని అధికారులను నిలదీశారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు మంజూరయ్యేలా చూస్తామని తహసీల్దార్ రవిచంద్రన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవి, ప్రదీప్‌చంద్, జడ్పీటీసీ రెడ్డిరాజ, ఎంఎల్ఎన్ మూర్తి, జన్మభూమి కమిటీ సభ్యులు చికెన్ అమీర్, గోవర్ధన్, తిమ్మయ్య, రామచంద్రారెడ్డి, నౌషాద్‌అలి, తదితరులు పాల్గొన్నారు.

» ములకలచెరువుమండలంలోని కాలువపల్లె, గూడుపల్లెలలో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ కువైట్ శంకర్, ఎంపీపీ అగ్రహారం ఆశాబీలు, టీడీపీ అధ్యక్షుడు గుత్తికొండ త్యాగరాజు, వైస్ ఛైర్మన్ కేవీ రమణ, ఎంపీడీవో రాజగోపాల్, తహసీల్దార్ అమరేంద్రబాబు, వైస్‌ఎంపీపీ నరసింహారెడ్డి, కోఆప్షన్ మౌలా, ఎంపీటీసీ మస్తాన్‌సాహెబ్, సర్పంచులు జయమ్మ, లీలావతి, నాయకులు సుబ్బినాయుడు, కులదీప్‌రెడ్డి, నాగమల్లప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

» వాల్మీకిపురంమండలంలోని విఠలం, ఆరమడక గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి గన్నేనాయక్, ఏవో మురళీ, ఎంఈవో సురేంద్రబాబు, సూపరింటెండెంట్ షబ్బీర్‌అహ్మద్, జన్మభూమి కమిటీ సభ్యుడు భాస్కర్‌నాయుడు, టీడీపీ మైనార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎస్‌ఏ ఖదీం, నాయకులు శేషాద్రియాదవ్, కువైట్ ఆది, సురేష్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జయకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకిపురం మండలంలో జరిగిన జగన్ పాదయాత్రలో సెల్ఫీలు దిగుతున్న అభిమానులు

జన్మభూమి గ్రామసభ రసాభాస



మందలవారిపల్లెలో ప్రజలకు సర్దిచెబుతున్న పోలీసులు

పెద్దమండ్యం, జనవరి 2: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి-మా ఊరు స్పెషలాఫీసర్ లక్ష్మీపతి పేర్కొన్నారు. మందలవారిపల్లె జన్మభూమి గ్రామ సభ రసాభాసగా మారింది. సీఎం సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం ఎంపీడీవో శ్రీధర్‌రావు గ్రామసభను ప్రారంభించారు. రోడ్లు, పెద్దేరు ప్రాజెక్టుపై బ్రిడ్జి నిర్మాణం చేసిన తరువాతే గ్రామసభలు నిర్వహించాలని దేనేనాయక్‌తాండా, అవికేనాయక్, సేకేనాయక్‌తాండాల వాసులు గ్రామసభలను అడ్డుకుని అధికారులను నిలదీశారు. ఏఎస్ఐ సుబహాన్‌నాయక్, కానిస్టేబుల్ జాఫర్‌ఖాన్, స్పెషలాఫీసర్ లక్ష్మీపతి వారికి సర్దిచెప్పారు.

జ్వరాల పట్ల ప్రజలు

అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న డీఎంవో శ్రీనివాసరావు

పెద్దతిప్పసముద్రం, జనవరి 2: జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తుమ్మరకుంట పంచాయతీ నవాబుకోటకు చెందిన సి.గౌతమ్(1) అనే బాలుడు తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మంగళవారం స్థానిక వైద్యసిబ్బందితో కలసి పర్యటించారు. మృతుడి కుటుంబీకులతో పాటు స్థానికులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. గ్రామంలో పలువురు చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయన వెంట వైద్యసిబ్బంది సరస్వతి, సరోజ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ట్యాబ్ చోరీ

తంబళ్లపల్లె, జనవరి 2: మండలంలోని కోసువారిపల్లె ప్రాథమిక పాఠశాలలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ట్యాబ్, పలు రికార్డులను చోరీ చేసినట్లు హెచ్‌ఎం రామాంజులు పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయాల్లో నిఘా పెంచాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

రాజ్యాంగ రక్షణ సభ

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బాస్ నేతలు

పెద్దతిప్పసముద్రం, జనవరి 2: భారతీయ అంబేద్కర్ సేన 5వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 26న మదనపల్లెలో నిర్వహించనున్న రాజ్యాంగ రక్షణ సభ పోస్టర్లను మంగళవారం పీటీఎంలో బాస్ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇర్ల రమణ మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు గద్దర్‌తో పాటు ఎందరో ప్రముఖులు హాజరుకానున్న ఈ సభకు బహుజనులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

నేడు పీటీఎంలో

ఎమ్మెల్యే పర్యటన

పెద్దతిప్పసముద్రం, జనవరి 2: పీటీఎం మండలంలో ఎమ్మెల్యే శంకర్ పర్యటించనున్నట్లు మండల ప్రత్యేకాహ్వానితులు కొండా సిద్ధార్థతెలిపారు. మండలంలోని బూర్లపల్లె, తుమ్మరకుంటలలో జరిగే జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

22మంది

కోడిపందెంరాయుళ్ల అరెస్టు

గుర్రంకొండ, జనవరి 2: మండల పరిధిలోని టి.పసలవాండ్లపల్లె పంచాయతీ నగిరి అటవీ ప్రాంతంలో కోడిపందేలు అడుతున్న వారిపై మంగళవారం పోలీసులు దాడిచేసి 22మందిని అదుపులోకి తీసుకున్నారు. జూదరుల నుంచి 15 కోడిపుంజులు, రూ.29,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి వాల్మీకిపురం తరలిస్తామన్నారు.

సీనియర్ జర్నలిస్టు మృతి

బి.కొత్తకోట, జనవరి 2:మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఖాదర్ బాషా గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు.బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ విలేకరిగా కొనసాగుతున్న ఆయన మంగళవారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. స్వగ్రామమైన బి.కొత్తకోటలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించగా పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు.